17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

29 సోమవారం, జులై 2024 పేజీలు: 08


# మదనపల్లెలో కొనసాగుతున్న పోలీసుల సోదాలు

**ఒక్కొక్కటిగా బయటపడుతున్న వైకాపా నేతల బాగోతాలు**

**తాజాగా మాజీ ఎమ్మెల్యే ఇంట్లో పోలీసులు సోదాలు**



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్: మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల ఘటన కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. తాజాగా మదనపల్లె మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాష ఇంట్లో సోదాలు చేపట్టేందుకు ఆదివారం ఉదయం ఆయన ఇంటికి పోలీసులు వెళ్లారు. ఇంటికి తాళాలు వేసి ఉండటానికి గమనించి ఫోన్ ద్వారా సంప్రదించి సమాచారం అందించారు. తన కుటుంబ సభ్యులతో సహా బెంగళూరు వెళ్లానని సాయంత్రానికల్లా మదనపల్లెకు చేరుకుని ఏ విషయంలో నైనా మీకు సహకరిస్తానని చెప్పడంతో సాయంత్రం వరకు వేచి చూశారు. సాయంత్రం మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాష స్వగృహానికి చేరుకోవడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అనంతరం ఆయన ఇంట్లో వివిధ రికార్డులను పరిశీలించి, తనిఖీలు చేపట్టారు. కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులను లోనికి అనుమతించకుండా బయటే నిలిపివేశారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా పై పలు అవినీతి ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలినాళ్లలోనే 4లో

# జిల్లాలో తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

**రాబోయే ఆరు మాసాలలో నియోజకవర్గంలో పూర్తి నీటి సమస్య పరిష్కారం**

**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, మేజర్‌న్యూస్ : రాబోయే ఆరు మాసాలలో రాయచోటి, నియోజకవర్గంలో పూర్తి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్రాగు, సాగు నీటిసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా రాయచోటి నియోజకవర్గంలో రాబోయే ఆరు మాసాలలో పూర్తి నీటి సమస్య పరిష్కరించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. గతంలో నియోజకవర్గ ప్రజలు నీటి సమస్యతో నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. దీంతో రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం,ఈ ఆరు మండలాలలో ప్రజలకు ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందో గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం నీటి సమస్య కొరకు బోర్లు వేయించడం, పైప్లైన్ ల మరమ్మతులు చేపట్టడం, నిరుపయోగంలో ఉన్న మంచినీటి పథకాలను ఉపయోగంలోకి తీసుకురావడం, వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు నియోజకవర్గంలోని రామాపురం మండలం నందలి నల్లగుట్ట పల్లి హరిజనవాడ నందు అదేవిధంగా సంబేపల్లి మండలంలోని దుద్యాల గ్రామం నందలి దిగువ మాదిగ పల్లెల్లో రెండు కొత్త బోర్లను మంత్రి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.

# ఉపాధి హామీ కూలీల ఆకలి కేకలు

**మూడు నెలల నుండి కూలి అందక పేద వాడి జీవన విధానంపై తీవ్ర ప్రభావం**



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం పేదవాడికి సంజీవిని లాగా జీవనోపాధిని పెంపొందించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు సరైన టైంలో కూలి అందక తీవ్ర స్థాయిలో ఇబ్బంది 4లో

# అనుమతులు ఒక చోట.. వ్యాపారం మరో చోట..




- కోట్లలో వ్యాపారం, జిఎస్టిలో తప్పుడు సమాచారం
- మాధవరం లో నిబంధనలకు పాతర
- డోర్ నంబర్ లేకుండానే కోట్లలో అమ్మకాలు
- నిర్మాణాలు వివాదమే,అమ్మకాలు వివాదమే
- అధికారులారా నిబంధనలు పాటించని వారి పై చర్యలేవి
- సామాన్యులకు మాత్రమే నిబంధనలా



వార్త 8 లో

సామాన్యులు వ్యాపారం చెయ్యాలని అధికారుల అనుమతి కోసం వెళ్తే నిబంధనలు కచ్చితంగా అమలు చేసే అధికారులు మరి కోట్లలో వ్యాపారం చేస్తూ బహిరంగంగా నే నిబంధనలు తుంగలో తొక్కి బహిరంగం గానే వ్యవహరిస్తున్న మరి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. పోనీ వారు ఏమైనా మారు మూల ప్రాంతాలలో వ్యాపారం చేస్తున్నారా అంటే కడప చెన్నై ప్రధాన రహదారిలో భారీ భవంతులను నిబంధన విరుద్ధంగా నిర్మించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇంతకీ వారు వ్యాపారం చేసేందుకు ఇచ్చిన అడ్రస్ కి, వారు వ్యాపారం చేస్తున్న అడ్రస్ కి పొంతనే లేదు. మరి ఎవరు వారు అనుకుంటున్నారా మాధవరంలో జాతీయ రహదారిపై వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రసిద్ధ బట్టల దుకాణం నిర్వహిస్తున్న కొందరు యజమానులు.

# విద్య వైద్యం అందరికీ అందించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దేవగుడి శంకర్ రెడ్డి సుబ్బి రామి రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగళూరు వైదేహి మెడికల్ హాస్పిటల్ వారి చేయూతతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పత్రిక ముకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్యం విద్య వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యమని. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ కేంద్రం ఆరోగ్యశ్రీ కార్డు, ద్వారా వివిధ రకాల తిరిగి కాలిక వ్యాధులకు ఆపరేషన్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు ఆరోగ్య అవసరాలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా దేవగుడి శంకర్ రెడ్డి ,సుబ్బిరాం రెడ్డి ట్రస్టు ద్వారా వైద్య శిబిరం నందు క్యాన్సర్, కార్డియో, నీరోలాజికల్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, కన్ను ముక్కు నోరు, మెదడు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకు శిబిరం ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికై తాను అన్ని విధాల కృషి చేస్తున్నానని, సోలార్ ప్లాంట్ లో విద్యుత్ ప్రొడక్షన్ కోసం నూతన నిర్మాణం, స్టీల్ ప్లాంట్ ఆవిర్భావం, జాతీయ రహదారుల అభివృద్ధి, తాగు, సాగు



నీరు కోసం నీటి ప్రాజెక్టుల యొక్క అభివృద్ధి కోసం , గండికోట టూరిజం చారిత్రాత్మక అభివృద్ధి వివిధ అంశాల పై కలెక్టర్ తోటించడం జరిగిందని తెలిపారు. పిలిచిన వెంటనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి కలెక్టర్, ఎస్పీ,కి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్‌లో తేటి శివశంకర్ మాట్లాడుతూ జమ్మలమడుగులో శంకర్ రెడ్డి, సుబ్బిరామిరెడ్డి ప్రస్తుత ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి ఆరోగ్య శిబిరం ముఖ్య అతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చేస్తున్నటువంటి 4లో

# ప్రపంచ పచ్చకామెర్ల దినోత్సవం



బద్వేల్ మేజర్ న్యూస్ ప్రపంచ పచ్చకామెర్ల దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొని మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారి పల్లె, పట్టణ ఆరోగ్యకేంద్రం కోట వీధి, సురేంద్రనగర్ వైద్య సిబ్బంది తో ర్యాలీలో సమావేశాలు జరపడమైనది, ఈ కార్యక్రమంలో బి. వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ హెపటైటిస్ బి హెచ్ఐవి ఎయిడ్స్ కన్నా ప్రమాదమని, హెపటైట్స్ బి వ్యాధి ఒకరి నుంచి ఒకరికి రక్తమార్పిడి వలన రక్తము కలుషితం వలన, వచ్చునని పేర్కొనడ మైనది దీనికి నివారణ ఒకటే మార్గం, హెపటైటిస్ బి వ్యాక్సిన్ చిన్నపిల్లల్లో పుట్టినరోజు 24 గంటలు లోపల వేయాలని, అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు రొటీన్ వ్యాక్సినేషన్‌లో భాగంలో వేయవలెనని పేర్కొనడమైనది, ఈ పచ్చ కామెర్ల వ్యాధి ప్రజల్లో అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంత అయినదని ఆరోగ్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు తెలియ జేయడమైనది, ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య ఫార్మసిస్టు ఎం వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎం బి సంధ్య శివకుమారి,చెన్నమ్మ గురమ్మ ఈశ్వ రమ్మ ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం అయినది.

# మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం



పెద్దమండ్యం మేజర్ న్యూస్ : పెద్దమండ్యం కేంద్రం నందు పెద్ద మండ్యం మాజీ సర్పంచ్ గుడి రెడ్డెమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ మహేష్‌రెడ్డి రమా నేత్రాలయం మదనపల్లి వారి సహాయ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో దాదాపు 250 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఇందులో 80మందికి కంటి ఆపరేషన్ కు ఎంపిక చేశారు, మిగిలిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుడి నాగరాజు, రామాంజినేయులు, నారా నాగేశ్వర్, మస్తాన్, చిన్నరెడ్డి బాషా, సుబ్బయ్య, తిమ్మాయ్య, రెడ్డిపీర్, మణికంఠ పాల్గొన్నారు.

# ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఆరోగ్యానికి మించిన సంపద ఏది లేదని ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక మండలం సోముల వారి పల్లె పంచాయతీ లోని పెన్నా నగర్ బైపాస్‌లోని దోబీ ఘాట్ ఈశ్వర్ నగర్ ఏరియాలో జరిగిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. వైద్యాధికారి డాక్టర్ హనీఫ్ బాబా మాట్లాడుతూ వైరల్ సంబంధిత కాలేయ వ్యాధి ప్రపంచం లో ఎక్కువగా ఉంది అని అయితే దీనికి మంచి మందులు కూడా ఉన్నాయి అని హెపటైటిస్ టీకా అందుబాటులో ఉందని 2030 నాటికి వైరల్ ద్వారా వచ్చే కాలేయ వ్యాధులను నిర్మూలన చేయటానికి ప్రణాళిక లు చేశారని పేర్కొన్నారు.వైరల్ కాలేయ వ్యాధుల పైమాట్లాడండి పరీక్షించండి చికిత్స చేయ్యండి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ ఆప్తాలమిక్ ఆఫీసర్ తేజ టీ బి సూపర్‌వైజర్ ఉసేన్‌బాషా హెల్త్ అసిస్టెంట్‌లు సుబ్బయ్య లక్ష్మీ నారాయణ చంద్రశేఖర్ రామకృష్ణ డిఈఓ ప్రసన్న హెచ్ఐవి కౌన్సిలర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మూడు మొబైల్స్ చోరీ

గోపవరం మేజర్ న్యూస్ సూర్య బద్వేల్ మైదుకూరు రోడ్డులోని శనివారం సాయంత్రం మొబైల్ మార్ట్ లో మూడు విలువైన మొబైల్స్ చోరీ చేసిన ఇద్దరు వ్యక్తులు మొబైల్ రిపేర్ అంటూ వచ్చిన ఇద్దరు వ్యక్తులు. షాపులోని మూడు విలువైన మొబైల్స్ ని దొంగలించినట్లు షాపు నిర్వాహకులు తెలిపారు ఒక వ్యక్తి షాపులోని అబ్బాయితో మాటలు కలిపి దృష్టి మళ్లించడంతో మరో వ్యక్తి తన చేతివాటం చూపించి మొబైల్స్ తను తెచ్చుకున్న చేతి సంచిలో వేసుకొని అక్కడినుంచి జారుకున్న ఇద్దరు వ్యక్తులు.డిస్ప్లేలో ఉన్న మూడు మొబైల్స్ కనిపించకపోవడంతో సీసీ పుటేజ్ పరిశీలించగా చోరీ దృశ్యాలు నమోదు కావడంతో షాపు యజమాని పోలీసులు ఆశ్రయించారు. బద్వేల్ అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రాఫిక్‌కు అటంకంగా పూలబండ్ల వ్యాపారులు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక టోల్ గేట్ సమీపంలో గాంధీబొమ్మ వద్ద ఆనుకుని ఉన్న పూలఅంగళ్లు పూర్తి స్థాయిలో వాహనాలకు ప్రయాణికులకు పాదాచారులకు అందరికీ ఆటంకంగా ఏర్పడింద ని వాటిని పూర్తిస్థాయిలో తొల గిస్తే రవాణా సౌకర్యానికి సౌలభ్యంగా ఉంటుందని పట్టణ ప్రజలు తెలియ జేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లించే కార్యాల యం సబ్ ట్రెజరీ కార్యాలయాలు కూడా కనపడకుండా పూర్తిస్థాయిలో ఆక్రమణ చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో దాదాపు 40 సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటూ ప్రయాణికులకు పాదాచారులకు ఆటంకాలను కలిగిస్తున్న విషయం పంచాయతీ అధికారులు చొరవచూపి వీరికి పంచాయతీ గదులను లేదా వారికి బంకులు రూపంలో ఏర్పాటు చేస్తే ఎవరికి ఎటువంటి ఆటంకం ఉండదని అంటున్నారు. ఆగస్టు 15న పట్టణంలో ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపడితే పూర్తిస్థాయిలో అన్ని వర్గాల వారికి ఆటంకంగా ఈ పూల బంకులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉన్నతాధికారులు వీరిపై ప్రత్యేక చొరవ చూపి ఆటంకంగా ఉన్న పూలఅంగళ్లను ప్రక్కకు తీసివేసే విధంగా కృషి చేయాలని పంచాయతీ అధికారులకు పట్టణ ప్రజలు సూచిస్తున్నారు.

# రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళాం

## లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ రాయచోటి నియోజకవర్గం ప్రాంతాన్ని తాము అన్ని విధా ల అభివృద్ధి పథంలో నడిపించి ముందుకు తీసుకువెళ్లామని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఓ విందు కార్యక్రమానికి హాజరైన ఆయన స్థానిక నేతలతో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తాను, తన కుమారుడు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నియోజకవర్గంను అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేశామన్నారు. 2019లో వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాయచోటిని జిల్లా కేంద్రంగా చేయడానికి శ్రీకాంత్ రెడ్డి తనకు వరించే మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదులుకొని, ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో జిల్లా కేంద్రాన్ని తీసుకొచ్చి 99 శాఖలను రాయచోటికి తీసుకొచ్చారన్నారు. రాయచోటి నడిబొడ్డులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సర్వాంగ సుందరంగా నిర్మించడానికి శ్రీకాంత్ రెడ్డి పట్టు వదలని విక్రమార్కుడు లాగా అప్పట్లో సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. గత ఏడాది వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాలకు చెందిన రైతులు బాగుం డాలని ఆలోచనతో శ్రీకాంత్‌రెడ్డి కాలువలకు మరమ్మతులు చేయించి సాగునీరు అందించడంతో రైతులు వరి, వేరుశనగ వంటి పంటలు సాగు చేసుకోవడంతో పాటు వర్షాలు లేని సమయంలో మామిడి రైతులు వెలగల్లు నీటిని సద్వినియోగం చేసుకున్నారన్నారు. ప్రస్తుతం రైతులు వర్షాలు లేక, పెట్టిన పంటలు ఎక్కడ చేతికి అందుతాయో లేదో అని దీన స్థితిలో ఉన్నారని, వరి నాట్లు వేసుకునే సమయం కూడా చేజారిపోతోందనే ఆలోచనల్లో ఉన్నారని, ప్రస్తుత సమయంలో వెలిగల్లు నీటిని కాలువల ద్వారా చెరువులకు అందజేస్తే రైతులు పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం కల్పించిన వారమఉతారని, దీనిపై ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి రైతుల పక్షాన నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వం నమోదు వేగవంతం



పెద్దమాండ్యం మేజర్ న్యూస్: జనసేన అధినేత డిప్యూటీ ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పెద్దమాండ్యం మండలం లో జనసేన సభ్యత్వం నమోదు వేగవంతంగా నిర్వహిస్తున్నారు, పెద్దమాండ్యం, సిద్దవరం, వెలి గల్లు, సి గొల్లపల్లి, కలిచర్ల, పాపేపల్లి పంచాయతీలో సభ్యత్వం నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేననాయకులు, శంకర, అసర్ఫ్, ప్రకాష్ రెడ్డి, ధనుంజయులు పాల్గొన్నారు.

# వర్షాలు సకాలంలో కురవాలని గ్రామ దేవతలకు పూజలు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఒంటిమిట్ట హరిజనవాడలోని మహిళలు ఆదివారం భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలైన గంగమ్మ, మాతమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకుమ, నిమ్మకాయలు నూతన వస్త్రాలతో అలంకరిం చారు. సకాలంలో వర్షాలు విస్తారంగా కురిసి పాడిపంటలతో పశుపోషణతో లోకంలోని ప్రజలందరూ సస్యశ్యామలంగా ఉండాలని పేదరికం నిర్మూలన కావాలని ఆయురారోగ్యాలతో ఉండాలంటూ భక్తి ప్రభక్తుల తో మనస్ఫూర్తిగా అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా దేవాలయాలను నిర్వాహకులు పచ్చటి చలువ పందిళ్ళతో, మామిడి తోరణాలతో, అరటి పిలకలతో, వివిధ రకాల పుష్పాలతో దేదీప్య మానంగా అలంకరిం చడం జరిగింది. ఎంతో ఉత్సాహంతో ఆ వాడలోని మహిళలు పాల్గొని యదా శక్తిగా టెంకాయ, కర్పూరం, వడపప్పు, పానకం, బెల్లం పొంగలి సమర్పించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామంలో ఆదివారం అనంతపురం గంగమ్మ తల్లిని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధి అధికారి మారుతి ప్రసాద్ మరియు ఆలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి అధికారి, పూజారులు మండపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి దుశ్శాలవతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మదన్మోహన్, ఆదిమూలం రామచంద్ర, రెడ్డి శేఖర్ చౌడే, వెంకటేశ్వర్లు, గురుస్వామి కాంట్రాక్ట్ రాజు, డెకొరేషన్ మల్లికార్జున పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగులకు ఒకటో తేదీ పెన్షన్లు ఇవ్వాలి



బద్వేలు మేజర్ న్యూస్ బద్వేల్ తాలూకా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి ముల్లపాటి పిచ్చయ్య ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లా డుతూ విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యరీత్యా ఇబ్బందులు పడుతున్నారని సకాలంలో పెన్షన్ రాక మందులకు ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బంది పడే పరిస్థితిని గమనించాలని అందుకు ఒకటో తేదీని పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. క్వాంటం సంబంధించి గతంలో 70 సంవత్సరములు దాటిన వారికి పది పర్సెంట్ 75 సంవత్సరాలు దాటిన వారికి 15శాతం 80 దాటిన వారికి 20శాతం ఇచ్చే వారని అన్నారు కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 70 సంవత్సరాలు దాటిన వారికి 7శాతం 75 దాటిన వారికి 12 శాతం 80 దాటిన వారికి 20 శాతం ఇవ్వడం అన్యాయమని గతంలో మాదిరి గా క్వాం టం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 200 నెలల బీఏ పెండింగ్ ఉన్నాయని ఆ మేరకు ఒక్కొక్క విశ్రాంతి ఉద్యోగానికి మూడు లక్షల నుండి నాలుగు లక్షల వరకు బకాయిలు ఉన్నా యని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు విశ్రాంతి ఉద్యోగులు హెల్త్ కార్డు విషయంలో కార్పొరేట్ వైద్యశాలను కొన్నింటిని మాత్రమే అనుమతి స్తున్నారని మిగతా వాటికి అను మతులు నిరాక రిస్తున్నారని కనుక విశ్రాంతి ఉద్యోగులకు అన్ని కార్పొరేట్ వైద్యశాలలో హెల్త్‌కార్డుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దయచేసి పై విషయాలన్నీ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎర్ర చందనం అక్రమ రవాణా కేసులో ముద్దాయి అరెస్టు



గోపవరం మండలం మేజర్ న్యూస్ ఎద్ద పోలుకుంట వద్దగల రేగ్గాయ గుంటలో ఈనెల 23వ తేదీన బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ క్రైమ్‌నెంబర్152/2024 లోపిల్లి బోయిన తండ్రి వెంకట సుబ్బయ్య అనే ముద్దాయి బద్వేల్ మండలం చెర్లో బోయినపల్లి గ్రామానికి చెందిన ముద్దాయి తప్పించుకుని తిరుగుతుండగా బద్వేల్ రూరల్ పోలీసులకు అందిన సమా చారం మేరకు కాపుకాసి పెద్ద పోలుకుంట చెక్‌పోస్ట్‌కు మూడు కిలో మీటర్ల దూరంలో సరిహద్దు వద్దశనివారం అరెస్టు చేసినట్లు బద్వేల్ రూరల్ పోలీస్ తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం బద్వేల్ రూరల్ సిఐ విక్రమ సింహ రూరల్ ఎస్సై జయ రవికుమార్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ ముద్దాయి వద్ద నుండి ఏపీ 39 విఏ 5123 అనే నెంబర్ గల హుండాయ్ ఎక్సెంట్ కారు వివో మొబైల్ 2024 మోడల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పైన తెలిపిన పిల్లిబోయిన వెంకట రమణ గతంలో బద్వేలు అర్బన్, రూరల్ మరియు నెల్లూరు జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో సుమారు 9 ఎర్ర చందనం కేసులలో నిందితుడు. ఈ నెల 23వ తేదీన పి.పి. కుంట సమీపంలో రేగిమాను కుంట వద్ద, వింజమూరు రామనాథ రెడ్డి ఇంకా ముగ్గురిని అరెస్టు చేసి 59 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొన్న కేసు లో, నేరస్థలం నుండి పరారీ అయిన ప్రధాన నిందితుడు అయిన పిల్లిబోయిన వెంకట రమణను నిన్న అనగా 27.7.2024 తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో తన హుండాయ్ ఎక్సలెంట్ కంపెనీ కారులో నెల్లూరు వైపు పారి పోతుండగా, రాబడిన సమాచారం మేరకు పి. కుంట చెక్ పోస్టుకు సుమారు 3 కి.మీ. దూరంలో, తూర్పు వైపున వున్న కడప–నెల్లూరు జిల్లా సరిహద్దు వద్ద, బద్వేలు రూరల్ సిఐ బి.వి. విక్రమ సింహ, బద్వేలు రూరల్ రవికుమార్, సిబ్బంది సహాయంతో అరెస్టు చేసి, అతడు ఈ నేరములో ఉపయోగించిన కారును ఒక మొబైల్ ఫోనును అతడి నుండి స్వాధీనం చేసుకోవడ మైనది. ఇతడు ఇతర ప్రాంతాల్లో వున్న పెద్ద స్మగ్లర్లతో మాట్లాడు కుని, కూలీలను ఏర్పాటు చేసుకొని, వారిని అడవిలోకి తీసుకొని వెళ్ళి, ఎర్రచందనం దుంగాలు నరికించి, తన గూడ్స్ వాహనంలో వాటిని అక్రమ రవాణా చేసేవాడు. సదరు వాహనాన్ని కూడా 23.7.2024 తేదీన 59 ఎర్రచందనం దుంగాలతో పాటుగా నేరస్థలలో వదిలేసి పారిపోగా, వాటిని ఆ రోజే స్వాధీనం చేసుకోవడం జరిగింది. పరారీలో వున్న ఇంకా కొంతమంది నిందితుల కోసం, పోలీసువారు గాలిస్తున్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక పాపాగ్ని నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు వేంపల్లె సీఐ చాంద్‌బాషా వెల్ల డించారు. శనివారం అర్ధరాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక స్థావరంపై ఎస్ఈబి అధికారులు, వేంపల్లె పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. వెంటనే ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలిం చారు. అనంతరం కేసు నమోదు చేశారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవా ణా చేస్తే చట్టపరమైన కఠినచర్యలు తప్పవని సీఐ చాంద్‌బాషా హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి సీఐ సరితా రెడ్డి, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## కాలేయ వ్యాధిపై అవగాహన ర్యాలీ



వేంపల్లె మేజర్ న్యూస్: కాలేయ వ్యాధిపై తాళ్లపల్లి పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం కాలేయ వ్యాధి దినోత్సవం సందర్భంగా స్థానిక హరిజనవాడలో ప్రజలకు అవగాహన కల్పించారు. పిహెచ్సి హెచ్ఇ షఫిఉన్నిషా మాట్లాడుతూ మానవ శరీరంలో కాలేయ అవయవం పెద్దదన్నారు. కణజాలం, కండరాలు పనిచేసేందుకు శక్తిని అందించే గ్లూకోజ్ మోతాదు నియంత్రణకు కాలేయం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కాలేయం దెబ్బతింటే శరీరమంతా కుప్పకూలుతుందని, హెచ్ఐవి ఎయిడ్స్ కంటే కాలే యం ద్వారా వచ్చే హెపటైటిస్ బి(పచ్చకామెర్లు) వ్యాధి చాలా ప్రమాదకరమైం దన్నారు. ఇది ఒకరి నుంచి మరొకరికి రక్త మార్పిడితో రక్తం కలుషి తమై వస్తుందని, దీనికి నివారణే మార్గమన్నారు. హెపటైటిస్–బిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిండాలన్నారు. వ్యాధి రాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటలక్ష్మి, ఏఎన్ ఎం లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లె డివిజన్ లోని మొలకల చెరువు, బి.కొత్తకోట కురబలకోట మండలాల పరిధిలో ఆదివారం మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో ఐదుగురు గాయపడి మదన పల్లి జిల్లా ఆస్పత్రిలో చేరి చికిత్స పొందు తున్నారు. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లి పట్టణం నీరు గట్టువారిపల్లెకు చెందిన మైనర్ విద్యార్థులు ముగ్గురు బైక్ లో హార్సిలీ హిల్స్ కు వెళుతుండగా మార్గమధ్యంలోని కురబలకోట మండలం చేనేత నగర వద్ద టాటా ఏసీ వాహనం ఢీకొని విద్యార్థులు ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను స్థానికులు వెంటనే 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో కోలు కుంటున్నారు. బి.కొత్తకోట మండలం, కాసిపల్లెకు చెందిన శివకుమార్, (38) ని కంబాలపల్లె వద్ద ప్రయివేట్ బస్సు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని కుటుంబీకులు వెంటనే మదనపల్లికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. మొలక చెరువు మండలం, మద్ది నాయుని పల్లె గ్రామం, గుండ్రాజు పల్లి కు చెందిన దంపతులు గోవర్ధన్ 45 మంజుల 35లు బైకులకు సొంత పనిమీద కూర కాయల పూట వద్దకు వెళుతుండగా కూరగాయల కోట బైపాస్‌లో కారు ఢీకొనితీవ్రంగా గాయపడ్డారు. బాధితులను మదనపల్లికు తరలించగా చికిత్స పొందుతున్నారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ప్రపంచ కాలేయ దినోత్సవం అవగాహన ర్యాలీ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా శ్రీరాములపేట నందు అవగాహన ర్యాలీ ఆదివారం జరిగినది. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ మాట్లాడుతు ప్రస్తుతం కాలేయ వ్యాధి ప్రపంచంలో అధికంగా ప్రభలుతుందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ వైరస్ వల్ల వచ్చే కాలేయ వ్యాధులను 2030 సంవత్సరానికి ప్రపంచం నుండి నిర్మూలించాలని ప్రణాళిక చేస్తుందని, ఈ వ్యాధి శుభ్రం లేని శిరెంజెస్, నీడిల్స్, బ్లేడ్స్ ద్వారా, శుభ్రంగా లేని రక్తంను ఎక్కించటం వలన, విచ్చలవిడి శృంగారం ద్వారా వ్యాపిస్తుందని ఈ వ్యాధి నివారణ కోసం టెస్ట్‌ల ద్వారా వైరల్ హెపటైటిస్ ను గుర్తించి తద్వారా తగిన చికిత్స తీసుకోవాలని, హెపటైటిస్ బి టీకాలు వేయించు కోవాలని, గర్భవతులందరు తప్పకుండా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఏయన్‌ఎం, ఆశలు పాల్గొన్నారు.

## తప్పుడు కథనాలతో టిడిపి ప్రతిష్టను దెబ్బ తీయలేరు

సాక్షి కథనం సత్యానికి దూరం : టిడిపి నేతలు



వేంపల్లె మేజర్ న్యూస్: తప్పుడు కథనాలతో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బ తీయలేరని ఆ పార్టీ మండల కన్వీనర్ రామముని రెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీం ధ్వజ మెత్తారు. ఆదివారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి పులివెందుల ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిపై బురద అంటించడానికి వైకాపా తన పత్రికలో అసత్య కథనాలు ప్రచురిస్తోందని మండిపడ్డారు. టిడిపి పట్ల ప్రజల్లో వ్యతిరేకత తీసుకురావడానికి ఇసుక రవాణాపై సాక్షి దినపత్రిక చేస్తున్న తప్పుడు ప్రయత్నాలను ఎవరూ నమ్మ రన్నారు. సాక్షి కథనం సత్యానికి దూరంగా ఉందని, నిజ నిజాలు తెలుసుకుని వార్తలు ప్రచురించాలన్నారు. ఎక్కడో మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పాత ఫోటోలు పెట్టి వేంపల్లె పాపాగ్ని నదిలో ఇసుకను రవాణా చేస్తున్నట్లు ప్రచురించడం సిగ్గు చేటు అన్నారు. ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దేశం సుబ్బారెడ్డి, రమేష్, రమణ, వీరభద్ర, జబివుల్లా, మహమ్మద్, డక్కా రమేష్, వేమాకుమార్, మడక శ్రీను, బాషా పాల్గొన్నారు.

# కువైట్ శంకర్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



కురబలకోట,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకల చెరువుకు చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ పూల శంకర్ (కువైట్ శంకర్) అకాల మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిం దని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.ఇటీవల అనారోగ్యం బారిన పడి బెంగుళూరు ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శనివారం కువైట్ శంకర్ తుదిశ్వాస విడిచారు.ఈ నేపథ్యంలో ఆదివారం కువైట్ శంకర్ అంత్యక్రియలు జరిగాయి. దీంతో సురేంద్ర యాదవ్ ములకలచెరువుకు చేరుకొని కువైట్ శంకర్ మృతదేహానికి నివాళులర్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతగా కువైట్ శంకర్ గుర్తింపు తెచ్చుకున్నారని, జెడ్పిటిసిగా ప్రజలకు మంచి సేవలు అందించారని కొనియాడారు.కువైట్ శంకర్ వ్యక్తిగతంగా తనకు మంచి సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. ఇటువంటి నాయకులను కోల్పోవడం దురదృష్టకర మన్నారు. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సురేంద్ర యాదవ్ వెంట అయూబ్, బొగ్గుభాస్కర్, రమేష్, మౌలా, సుందర్ రాజు, ఆలంవలి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## హెూంగార్డు స్థలం కబ్జా



జమ్మలమడుగు మేజర్ న్యూస్: మైలవరం మండలం వేపరాల గ్రామంలో నివాసముండే హెూంగార్డ్ కంచన గురిశేఖర్ తన స్థలం కబ్జా చేశారని వాపోతున్నారు. తన స్థలము చెందిన నాలుగడుగులు కర్మూరు చంద్ర శేఖర్, కర్మూరి సుబ్బరాయుడు, కర్మూరు వరలక్ష్మి దౌర్జన్యంగా ఆక్రమించుకొని ఆ నాలుగడుగుల్లో బాత్రూం కట్టడం జరిగిందని తెలిపారు. స్థలం వివాదంపై హెూంగార్డు వివరణ అడగా వారు మాకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయని బెదరింపు చర్యలకు పాల్పడడం జరిగింది. ఈ స్థల వివాదంపై వెంటనే తమకు న్యాయం చేయాలని హెూంగార్డ్ గురు శేఖర్ పత్రిక విలేకరులను సంప్రదించడం జరిగింది.

## ప్రజాసేవలో మానవతా సేవా సంస్థ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ప్రజాసేవలో మానవతా సేవా సంస్థ ముందు ఉంటుందని మెజిస్ట్రేట్ శ్రీనివాసులు, వేణుగోపాల్, జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ హెూమ్‌లో మానవతా సేవా సంస్థ ప్రెసిడెంట్ జయ రామ రాజు అధ్యక్షతన నెలవారి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నామని మరింత సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. తల్లిదండ్రులేని విద్యార్థికి నాలుగు వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం దీనబంధు ఆశ్రమానికి బస్తా బియ్యంవితరణగా అందజేశారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రవచనాలు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో ఆదివారం బ్రహ్మశ్రీ మాల్లాది వెంకట రామనాథశర్మ శివపురాణం, రామాయణం, భాగవత పురాణాల్లోని శివకళ్యాణం, సీతాకళ్యాణం, రుక్మిణీ కళ్యాణంల గురించి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులు మనకు ఆదర్శమన్నారు. దంపతులమధ్య ప్రేమాభిమానాలు, అన్యోన్యత లేకనే నేటి సమాజంలో వివాహ వ్యవస్థ దెబ్బతింటోందన్నారు. సీతారాములు మనకు కుటుంబ ధర్మానికి ఆదర్శంగా నిలుస్తారని. ధర్మాచరణలో భార్యాభర్తలు కలిసి అడుగు వేయాలని తెలిపారు. శ్రీకృష్ణుడు సాక్ష్యాత్తు జగద్గురు అయినప్పటకి గృహస్తధర్మానికి ప్రాధాన్యత ఇచ్చి రుక్మిణి దేవిని వివాహం చేసుకున్నాడన్నారు. భార్యాభర్తల దాంపత్యం గురించి, వివాహ వ్యవస్థ ప్రాధాన్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహనరావు. ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డల రవీంద్ర బాబు, కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మదనపల్లెలో కొనసాగుతున్న పోలీసుల సోదాలు

మొదటి పేజీ తరువాయి

విలువైన భూముల పై కన్నేసి, కొన్ని భూములను హస్తగతం చేసుకున్నాడని, ముఖ్యంగా వక్ఫ్ భూములను సైతం కొన్నింటిని పేర్లు మార్చి తన బినామీ పేర్లమీద రిజిస్టర్ చేయించుకున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా 22 ఏ భూముల పైన కన్నేసిన నవాజ్ భాష ప్రభుత్వ భూములు, నిషేదిత, డీకేటి భూములను సైతం ఆక్రమించుకుని తన అనునాయులతో భారీ వెంచర్లు వేసినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇదిలా ఉండగా వైకాపా ప్రభుత్వంలో వలసపల్లి పంచాయతీలో లారీ అసోసియేషన్ పేరుతో సుమారు 8 ఎకరాలకు పైగా 200 కోట్ల విలువ చేసే భూములను కాజేసేందుకు విశ్వ ప్రయత్నం చేసి, తనకు అనుకూలమైన రెవెన్యూ అధికారులను నియమించుకుని ఆ దిశగా ఫైళ్లు మూవ్ చేసి, ఇప్పటికే ఆ భూములను హస్తగతం చేసుకున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ విషయాన్ని అదే పార్టీలో ఉన్న వలసపల్లి సర్పంచ్ తనయుడు, వైకాపా నాయకుడు నాగరాజు రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మరీ బహిరంగంగానే విమర్శించారు. ఇదివరకే వైకాపా నాయకులు, సానుభూతిపరులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులుగా ముద్ర వేసుకున్న మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకట చలపతి, మిట్టపల్లె సర్పంచ్ భర్త బండపల్లి అక్కులప్పలను పోలీసులు స్టేషన్ పిలిపించి విచారించారు. వారి ఇళ్లల్లో సోదాలు చేపట్టి పలు రికార్డులు, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం తదుపరి విచారణకు సహకరించాలని, పిలిచినప్పుడు తప్పక రావాలని, పోలీసు అనుమతి లేనిదే మదనపల్లె విడిచి వెళ్లకూడని షరతులతో కూడిన నోటీసులు ఇచ్చి పంపించవేశారు. మరో వైసీపీ నాయకులు బాబ్జాన్ అందుబాటులో లేకపోవడంతో అతని కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. భూ కబ్జాలు, భూములను అన్యాక్రాంతం చేసుకోవడంతో పాటు పెద్ద ఎత్తున 22ఎ భూముల కుంభ కోణంలో ప్రధాన పాత్రదారుడిగా ఆరోపణలు ఎదొర్కొంటున్న వారిలో ముందు వరుసలో ఉన్న రైస్ మిల్ మాధవరెడ్డి పరారీలో ఉండడంతో గాలింపులు చేపడుతున్నట్లు పోలీసుల ద్వారా తెలుస్తోంది. అయితే విచారణకు ఎక్కడ భంగం వాటిల్లుతుందోనని రైస్ మిల్ మాధవరెడ్డి పోలీసుల అదుపులోనే ఉన్న పరారీలో ఉన్నట్లు పోలీసులే ప్రచారం చేస్తున్నట్లు కూడా గుసగుసలు వినపడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ వరుసగా వైకాపా నేతల ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేపట్టడం, పలు రికార్డులు స్వాధీనం చేసుకోవడం, తాజాగా మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా ఇంట్లో కూడా సోదాలు నిర్వహిస్తుండడంతో వైకాపా నాయకుల గుండెల్లో రైళు పరిగెడుతున్నాయి. ముఖ్యంగా గతంలో రియల్టర్లుగా కొనసాగినవారు, భారీ వెంచర్లు వేసి ప్రభుత్వ, డీకేటీ భూముల వివాదాల్లో తల దూర్చిన వారు ఇప్పటికే పట్టణం వదిలి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇందులో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులరెడ్డి బారీ వెంచర్లు వేసి మాజి ఎమ్మెల్యే నవాజ్ బాష కు బినామిగా ఉన్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తట్టి శ్రీనివాసుల రెడ్డి మదనపల్లె ను విడిచి వెళ్లిపోవడం ఇందుకు ఊతమిస్తోంది. పెద్ద ఎత్తున భూ అక్రమణలు జరగడం వెనుక అసలు సూత్రధారి ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన సిసోడియాకు బాధితులు 400కు పైగా అర్జీలను నేరుగా ఆయనకే చేర్చారు. తదుపరి రెండు రోజులు మరో 100 మంది బాధితులు అర్జీలను సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేర్చారు. అన్ని అర్జీలలోను గత వైకాపా ప్రభుత్వ హయాంలో తమ భూములను బలవంతంగా లాక్కున్నారని, ఆక్రమించుకున్నారని, దౌర్జన్యం చేసి కబ్జాలు చేశారని వైకాపా నేతలు, మాజి మంత్రి పెద్దిరెడ్డి అనుచరులపైన ఆరోపణలు గుప్పిస్తూ అర్జీలు ఇచ్చినట్లు స్వయంగా విచారణాధికారి, రెవెన్యూ ఛీఫ్ సెక్రటరీ సిసోడియానే ప్రకటించడం గమనార్హం. దీంతో పోలీసులు వరుసగా వైకాపా నేతల ఇళ్లల్లో సోదాలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటన ముగించుకొని నేడు రాష్ట్రానికి చేరుకోనున్న నేపథ్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఘటన కేసులో కీలకమైన పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనబడుతున్నాయి. ఇదివరకే విచారణ ఎదొర్కొంటున్న పూర్వపు ఆర్డీవోలు మురళి, హరిప్రసాద్,దస్త్రాల దహన ఘటనకు మూల కారకుడిఅ భావిస్తున్న సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజలను సస్పెండ్ చేయడంతో పాటు అరెస్టు చేసే అవకాశాలు కూడా కనబడుతున్నాయి. ఆ తదుపరి మిగతా వారిపై చర్యలకు ఉపక్రమించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మదనపల్లెలో జరిగిన ఘటనకు నేటితో తొమ్మిది రోజులు కావస్తున్న నేపథ్యంలో ఇంతవరకు దర్యాప్తు, విచారణకే పరిమితం కావడం, ఎవరిపైనా చర్యలు తీసుకోకపోవడం, ఈ దుశ్చర్యకు వీరే బాధ్యులని ప్రకటించకపోవడంతో ఈ ఘటనకు తెర ఎప్పుడు పడుతుందోనని రాష్ట్రం యావత్తు ఎదురుచూస్తోంది.

**తంబళ్లపల్లె ఎమ్మెల్యే ఇంట్లోను పోలీసుల సోదాలు**

తంబళ్లపల్లె ఎమ్మెల్యే, మాజి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు ద్వారకనాథరెడ్డి స్వగృహం తంబళ్లపల్లెలో శనివారం రాత్రి, ఆదివారం పగలు సోదాలు చేపట్టారు. అంతే కాకుండా పలు ప్రాంతాల్లో ఉన్న ఆయన కార్యాలయాల్లో, ముఖ్య అనుచరుల ఇళ్లల్లో సైతం సోదాలు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి కార్యాలయాల్లో, కంపెనీల్లో, వివిధ ప్రాంతాల్లో గృహాలలో పోలీసులు సోదాలు చేపడుతున్నారు.వీలైనంత త్వరగా ఈ కేసును ఛేదించేందుకు రెవెన్యూ శాఖ ముఖ్యాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే నివేదికలు సిద్దం చేసినట్లు తెలుస్తోంది.

# విద్య వైద్యం అందరికీ అందించడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లాలో ఆరోగ్య, వైద్య, విద్య కు సంబంధించిన ప్రతి సేవలో ప్రజలందరికీ వెంటనే అందేలా చూస్తామని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా రావడం సంతోషంగా ఉందని జిల్లాలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూస్తామని, అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలిపివేయాలని అక్రమంగా ఇసుక రవాణా జరిపితే ప్రభుత్వపరంగా కఠిన శిక్షలు తప్పవని తెలియజేశారు. కార్యక్రమానికి జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, జమ్మలమడుగు నియోజకవర్గ వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ శాఖలే పార్టీకి పట్టుకొమ్మలు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం ఏరియా జనరల్ బాడీ సమావేశం యు రాజు పాలెం గ్రామంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు దస్తగిరి అధ్యక్ష తన నిర్వహించారు, ఈ సమావేశానికి జి ఓబులేసు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ 99 సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఇప్పటికే నిలబడిందంటే ఉద్యమ స్ఫూర్తి ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో ఉండటంవల్లనే అన్నారు 1949 అక్టోబర్ 1వ తేదీన పార్టీ నాయకులను కాపాడుకునే ప్రయత్నంలో యు రాజుపాలెంలో జరిగిన పోలీసు కాల్పులలో అమరులైన ముగ్గురు దళిత కామ్రేడ్స్ ఈ గ్రామానికి నియోజక వర్గానికి స్ఫూర్తిదాయకమని ఆదర్శప్రాయం అని అలాంటి ఉద్యమ స్ఫూర్తి కలిగి యు రాజుపాలెం గడ్డంవారిపల్లి సి రాజుపాలెం అయ్యవారిపల్లి లాంటి గ్రామాల్లో అనేకమంది కమ్యూనిస్టు నాయకులకు అండగా నిలబడి నాటి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకం మన్నారు కార్యక్రమంలో కమలాపురం ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్ కే.సిబాదుల ఏరియా సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు ఏరియా కార్యవర్గ సభ్యులు సుభాషిని రామ్మోహన్ రెడ్డి చిన్న రాయుడు కేశవ అమ్ములు అనసూయ వీరన్న మల్లేశ్వరి గ్రామంలోని కమ్యూనిస్టు సభ్యులు సానిభూతిపరులు పాల్గొన్నారు.

# కడప దర్గాను దర్శించుకున్న హీరో శ్రీకాంత్, హీరోయిన్ చంద్ర షికా



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: కడప అమీన్ పీర్ దర్గాను ఆదివారం లారీ చాప్టర్ 1 సినిమా హీరో శ్రీకాంత్ రెడ్డి, హీరోయిన్ చంద్ర షికాలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గాకు విచ్చేసిన హీరో, హీరోయిన్ కు దర్గా సంప్రదాయం ప్రకారం దర్గా నిర్వాహకులు స్వాగతం పలికారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దర్గా విశిష్టతను హీరో, హీరోయిన్ లు అడిగి తెలుసుకున్నారు. దర్గాను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని హీరో హీరోయిన్ లు వెల్లడించారు. లారీ చాప్టర్ 1 సినిమా ఆగస్టు 2వ తేదీ విడుదల కాబోతుందని కావున ప్రేక్షకులు ఆదరించాలని వారు కోరారు.

# కార్యదర్శులు గారు నీ అద్భుత శక్తులు ప్రజల మీద కాదు

కురబలకోట, మేజర్‌న్యూస్ : కార్యదర్శి తమ జిమ్మక్కులు ప్రజలను మోసం చెయ్యటం లో కాకుండా సేవ చేయడంలో చూపాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు. నిన్న విజయవాడలో ఉండి అంగలలో ఉన్నట్లు ఫోజులిస్తున్నావంటే ఇక్కడ ప్రజల్ని ఎంత మోసం చేస్తున్నావో చెప్పకనే చెప్పొచ్చని ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇలానే కాంట్రాక్టర్లు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నావ్ అంటూ మండపడుతున్నారు. నీ జిమ్మిక్కులు ఇంతవరకు చెల్లుబాటు అయ్యాయేమో ఇక మీదట చెల్లబోవు అని అంటున్నారు. ఇకనైనా ఉన్నది ఉన్నట్లు చేయాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుకోవాల్సి వస్తుందని అంటున్నారు. ఇప్పుడు కూడా చర్యలు తీసుకుంటామంటూ బిరాలు పలకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గుత్తి దారుల పరిమితి కాలం అయిపోయిన తర్వాత చర్యలు తీసుకుంటావా అంటూ మండిపడుతున్నారు. ఏదేమైనా అబద్దాలు చెప్పడం రాజకీయ నాయకులు చేసే పని అధికారులు కాదని హెచ్చరిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ కూలీల ఆకలి కేకలు

మొదటి పేజీ తరువాయి

పడుతున్నారు దాదాపు రెండు నెలల నుంచి మేము చేసిన పనికి ఐదు వారాలపాటు కూలి రాలేదని తమకు చాలా కష్టతరంగా ఉందని కూలికి వెళితే గాని తమ జీవనోపాధి జరగని తమ కుటుంబాలకు కూలి పడకుండా నిర్లక్ష్యంగా ఉండడం వల్ల తమ జీవన విధానం పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు చిట్వేలు ఉపాధి హామీ సిబ్బంది పైన తీవ్రస్థాయిలో విమర్శలు ఉన్నమాట వాస్తవము ఇటీవల క్షేత్రస్థాయి సహాయకులను అవినీతికి పాల్పడినారు అనే ఉద్దేశంతో కొద్దిమందిని తొలగించారని దాదాపు ఐదు పంచాయతీలలో క్షేత్రస్థాయి సహాయకులు లేకుండానే పనులు జరుగుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు తమ ఎన్ని రోజులు పనికి వెళ్ళాము తమకు కచ్చితంగా పడిన కూలీకి రసీదు ఇవ్వవలసిన చిట్వేలి ఉపాధి హామీ వారు ఇవ్వడం లేదని ఏ ప్రాంతంలోనైనా ఉపాధి హామీ పని జరిగితే ఆ ప్రాంతంలో సూచిక బోర్డులు కచ్చితంగా ఏర్పాటు చేయాలి ఆ పని ఐడి నెంబర్ ఎంత మొత్తములో పని జరిగిందో సూచిక బోర్డులో స్పష్టంగా తెలియజేయాలి కానీ ఎక్కువ భాగం చిట్వేలి ఉపాధి హామీ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదని విమర్శలు వస్తున్నాయి ఏది ఏమైనప్పటికీ కూలీలకు అందవలసిన వేతనాలు సరైన టైంలో అందే విధంగా ఉపాధి హామీ ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వము చొరవ చూపాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు అధికారుల దగ్గరికి వెళితే తమకు ఎప్పుడు కచ్చితంగా వస్తుందో తెలియదని తెలియజేస్తున్నాడటముతో కూలీలు దేవుడి మీద భారం వేసి ఎదురుచూస్తున్నారు మండల ఉపాధి హామీ అధికారులను వివరణ అడగగా తమ చేయవలసిన పేమెంటును ఆన్లైన్లో ప్రక్రియ పూర్తి చేసామని ప్రభుత్వము నుంచి నిధులు రావాలని తెలియజేయడం జరిగింది

# నేతల చుట్టూ అధికారులు

## కీలక స్థానాల్లో పోస్టింగుల కోసం ప్రయత్నాలు

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం మారడంతో ఇంత కాలం లూప్‌లైన్‌లో ఉన్న అధికారులు మంచి పోస్టింగుల కోసం ప్రయత్నిస్తున్నారు. మండల స్థాయి అధికారులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని అధికారులు కూడా అనువైన ప్లేస్‌ని ఎన్నుకొని పోస్టింగ్ వేయించుకునేందుకు స్థానిక నేతలతో సంప్రదింపులు జరిపి అనంతరం ఎమ్మెల్యే దగ్గర చెప్పించుకునేందుకు నేతలు చుట్టూ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. పోలీసు శాఖలో హడావుడి కనిపిస్తోంది. డీఎస్పీ, ఎస్ఐ స్థాయి అధికారులు తమకు కీలకమైన స్థానాల్లో పోస్టింగుల కోసం వివిధ మార్గాల్లో ప్రయత్నిస్తున్నారు. సీఐ, స్టేషన్ హౌజ్ ఆఫీసర్, ఎస్ఐ వంటి పోస్టింగుల కోసం .. అనువైన ప్రాంతాలను ఎంచుకుని ఫలానా చోట తమకు పోస్టింగ్ ఇప్పించాలని రాజకీయ నేతలను సంప్రదిస్తున్నట్లుగా తెలుస్తోంది. రాజకీయ నేతలు కూడా.. తమ తమ నియోజకవర్గాల్లో తమ మాట వినే అధికారులే ఉండాలని అనుకుంటారు. అందుకే కొంత మంది అనుకూలమైన అధికారులను ఎంపిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సిఫారసు లేఖలతో తమ వద్దకు వచ్చే వారితో మాట్లాడుతున్నారు. నిజానికి ఇలాంటి బదిలీల విషయంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారే అవకాశం ఉంటుంటుంది. అయితే డబ్బులు తీసుకుని పోస్టింగులు ఇప్పిస్తే తమ మాట వినరని ఎక్కువ ప్రజాప్రతినిధులు.. తమకు అనుకూలమైన వారిని నియమించుకునేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారు.

**కీలకమైన చోట్ల పోస్టింగులు పొందేందుకు అధికారుల ప్రయత్నాలు**

అధికార పార్టీలో ఉంటే సరిపోదని.. తమ మాట వినే అధికారులు కూడా ఉండాలని ఎమ్మెల్యేలు కోరుకుంటారు. ప్రస్తుతం సీఐల స్థాయిలో పని చేసిన వారిలో .. డీఎస్పీల స్థాయిలో పని చేసిన వారిలో ఎక్కువ మంది ఒకే సామాజిక వర్గానికి వారు ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. అలాంటి వారు కూడా .. తమకు బదిలీ చేసినా మంచి చోట పోస్టింగ్ ఇప్పించుకునేందుకు అధికార కూటమిలోనూ మూడు పార్టీల సన్నిహితులతో సంప్రదింపులు జరుపుతున్నారని అంటున్నారు. అయితే పై స్థాయి ఇంకా పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగాన్ని ప్రక్షాళన చేయలేదు. కింది స్థాయిలో ఇంకా కసరత్తు ప్రారంభం కాలేదని అధికారవర్గాలంటున్నాయి .

**సిన్సియార్టీనే ప్రయారిటీగా బదిలీలు ఉంటాయంటున్న ప్రభుత్వం**

పోలీసు సిబ్బంది బదిలీల్లో రాజకీయ జోక్యం ఉండదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ, తాసిల్దార్, ఎంపీడీవో, ఏఇ ఆర్, హౌసింగ్ ఏఈ, అగ్రికల్చర్, ఏపిఎం, ఏపీవో, శాఖల అధికారులు కూడా స్థానికన్యతలతో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

## సామాజిక సేవే రెడ్డి సేవా సమితి లక్ష్యం



కడప ఎర్రముక్కుపల్లె మేజర్ న్యూస్: సామాజిక సేవే రెడ్డి సేవా సమితి లక్ష్యమని ఆ సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి అన్నారు ఆదివారం స్థానిక రాజీవ్ మార్గ్ లో ఉన్న పుట్టంరెడ్డి శకుంతలమ్మ మహిళా వసతి గృహం (రెడ్డి హాస్టల్) నందు కె. నాగిరెడ్డి అధ్యక్షతన సమితి 24వ వార్షికోత్సవం జరిగింది ఈ సందర్భంగా సమితి ద్వారా గతంలో జరిగిన కార్యక్రమాలను భవిష్య త్తులో చేపట్టబోయే పనులు గురించి సభ ముందుంచారు అనంతరం కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి 2023,24 కు సంబంధించిన ఆదాయ వ్యయ వివరాలను వెల్లడించారు 2024,25 సంబంధించిన బడ్జెట్ అంచనాలను వివరించారు. సమావేశంలో దేవి రెడ్డి రామచంద్రారెడ్డి, పద్మావతి స్వీట్స్ రామసుబ్బారెడ్డి, పద్మప్రియ చంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రెడ్డి కుమారి, జి వెంకట రెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు

## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ దగ్ధం హేయమైన చర్య

### మాజీ కేంద్రమంత్రి చింతామోహన్



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లె రెవెన్యూ డివిజన్ లోని 11 మండలాలకు చెందిన వేల ఎకరాల భూములకు చెందిన రికార్డులను నిర్వ హించే సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని దహనం చేయడం అత్యంత హేయమైన చర్య అని మాజి కేంద్ర మంత్రి, మాజి ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత చింతామోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యా లయాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఘటనను పూర్తిగా ఖండిస్తున్నా నన్నారు. గతంలో అడంగల్, జమాబందీ నిర్వహించవారని ప్రస్తుతం ఇవి ఇప్పుడేమయ్యాయంటూ ప్రశ్నించారు. లెక్కలు మాయం చేశారు. రెవిన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత మాజి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఘటన జరిగిన నాటి నుండి నేటి వరకు సీఐడి అధికారు లు, పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. దోషులెంతటివారైనా వదొలద్దని, వారు ఖచ్చితంగా శిక్షింపబడాలని అన్నారు. రెవిన్యూ రికార్డులను కాపాడా ల్సిన భాద్యత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద ఉందన్నారు. ఆంధ్రరాష్ట్రం లో తాము చేసిన అప్పు రూ. 7 లక్షల కోట్లేనని మాజీ సిఎం జగన్ ప్రస్తావించగా, ప్రస్తుత ఆర్థిక శాఖామంత్రి రూ. 12 లక్షల కోట్లు అప్పు చేశారని చెబుతుండడం ఏది నిజమో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. రెండు పార్టీలు చెబుతున్న దానిలో రూ. 5 లక్షల కోట్ల వ్యత్యాసం ఉండడం ఏంటని ప్రశ్నిం చారు. నిజానికి రాష్ట్రంలో ఎంత అప్పు ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన భాద్యత ఫైనాన్స్ మినిష్టర్ పై ఉందని అన్నారు.

## కరువుపై రాజీపడని రైతు జీవితమే పెన్నానదీ సాహిత్యం

### కొత్తపల్లె రామాంజనేయులు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: నిత్యం కరువు కాటకాలతో బాధలు అనుభవిస్తున్నా, వ్యవసాయంలో నిరంతరం శ్రమిస్తూ కరువుపై రాజీపడని రైతు జీవితమే పెన్నా నదీ సాహిత్యమని కథారచయిత కొత్తపల్లె రామాంజనేయులు పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 134వ సదస్సు నిర్వహించారు. 'రాయలసీమనదీసాహిత్యం' (మూడవ ప్రసంగం) అనే అంశంపై కథారచయిత కొత్తపల్లె రామాంజ నేయులు ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో సగిలేటి ప్రాంత జీవితాన్ని చిత్రిస్తూ బత్తుల ప్రసాద్ 'సిన్నిగాడి శికారి', 'కూరాక్కు సచ్చేటోన్నా', 'నెత్తర మరకలు', 'ఎంటిక', 'ఇంకుడు బతుకులు', 'రాగిపిండి' మొదల్కైన కథలు రాసి, వాటిని 'సగిలేటి కథలు' అనే పేరుతో కథాసంపుటిగా తీసుకువచ్చార న్నారు. బద్వేల్ తాలూకా సామాన్యుల జీవితాలను కథలుగా మలచి అక్షరరూపమిచ్చారన్నారు. ఫ్యాక్షన్ రాజకీ యాల వల్ల మగవాళ్ళ కన్నా స్త్రీలే జీవితాన్ని నష్టపోయే క్రమాన్ని గుర్తించి చుక్కపొడిచింది కథా సంపుటిగా పాలగిరి విశ్వప్రసాద్ అక్షరీకరించారన్నారు. కార్యక్రమం ప్రారంభంలో వక్త కొత్తపల్లె రామాంజనేయులను పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి, సహాయ పరిశోధకులు డా చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు జి.హరి భూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, డా.రాజగో పాల రెడ్డి, బాలరాజేశ్వర రెడ్డి, మధుబాబు, కుమార్, సిబ్బంది కలసి సత్కరించా రు. కార్యక్రమంలో పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, సిబ్బంది నీలకంఠేశ్వర్, శ్యామ సుందర్ రెడ్డి, సాయిబాబా, రామ్మోహన్‌రెడ్డి, పల్లె విజయ్ పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకమైన మైన్స్ సేఫ్టీ అవార్డ్స్ 2024లో మీడియం కేటగిరీ



వేముల మేజర్ న్యూస్ యూసిఐఎల్ యొక్క తుమ్మలపల్లె మైన్ మైన్స్ సేఫ్టీ అవార్డ్స్ 024లో మెటల్ అండర్ గ్రౌండ్ మీడియం కేటగిరీలో రెండవ బహుమతిని గెలుచుకుంది. కోల్‌కతా, జూలై 28, 2024: యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా లిమిటెడ్ తుమ్మలపల్లె గనిలో రెండవ బహుమతి లభించిందని గర్వంగా ప్రకటించింది. ప్రతిష్టాత్మకమైన మైన్స్ సేఫ్టీ అవార్డ్స్ 2024లో మీడియం కేటగిరీ. ఈ అవార్డును డైరెక్టర్ జనరల్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డిజిఎంఎస్ నుండి కిషోర్ భగత్, కె కెరావు, ఎన్‌వివి శేఖరం బాబు, రాములు వి. గంగాధర్ సహా అధికారుల బృందం అందు కుంది కోల్‌కతా లోని బిశ్వగీత్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ అవార్డు యూసిఐఎల్ బృందం తమ కార్యకలాపాలలో భద్రతకు సంబంధించిన అత్యున్నత ప్రమాణాలను నిర్ధారించడంలో ఉన్న తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం.ఈ గుర్తింపు మొత్తం యూసిఐఎల్ ఎస్ఎం ఎస్ ఎల్ బృందానికి గర్వకారణం.యూసిఐఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కె సత్పతి, జనరల్ మేనేజర్ గనుల మనోజ్‌కుమార్, జనరల్ మేనేజర్ ఈ ఎస్-ఏ పి, ఎంఎస్ రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ మిల్లు సర్కార్ బృందా నికి తమ హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు. ఈ విజయంపై మైనింగ్ పరిశ్రమలో భద్రతకు ప్రాధాన్యతనివ్వడానికి కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడానికి యూసిఐఎల్ చేస్తున్న ప్రయత్నాలకు ఈ అవార్డు ప్రతి బింబం.

## మంత్రి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం



రామాపురం మేజర్ న్యూస్: రామాపురం మండలంలోని నల్ల గుట్టపల్లి పంచాయతీలోని హరిజనవాడలో ప్రజలు తాగునీటి సమస్యతో బాధపడు తున్నారు. ఈ విషయాన్ని రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యేక నిధులుతో ఆ గ్రామానికి ఆదివారం బోరు వేయించడం జరుగుతోందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు, డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హరిజనవాడ తాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోరు వద్ద కొబ్బరికాయ కొట్టి బోర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు మంత్రి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా బోర్లు వేయించి నీటి ఎద్దడిని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి గ్రామ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో పుస్తకావిష్కరణ



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమాచార్య విశ్వ విద్యాలయంలో ఆదివారం 'ఫౌండేషన్ ఆఫ్ ఆర్టికల్ ఇంటలిజెన్స్ థియరీ అండ్ ఇట్స్ అప్లికేషన్ ' పుస్తకా విష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ సి. గంగిరెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. మల్లికార్జునరావు, ఏఐటిఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ పాల్గొన్నారు. ఈ పుస్తకాన్ని డాక్టర్ ఎం. సుబ్బారావు, డాక్టర్ పి. ఫణీంద్ర కుమార్ రెడ్డి, డాక్టర్ డి.సారిక, మిసెస్ కె. కార్పాగ వల్లి సంయుక్తంగా రచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, అధ్యాప కులు, పరిశోధకులు పాల్గొన్నారు. ఫౌండేషన్ ఆఫ్ ఆర్టికల్ ఇంటెలిజెన్స్ థియరీ అండ్ ఇట్స్ అప్లికేషన్' పుస్తకం కృత్రిమ మేధస్సు యొక్క బేసిక్ సూత్రాలను మరియు వాటి అన్వయాలను వివరించడంలో చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ పుస్తకంలో కృత్రిమ మేధస్సు రంగంలో ప్రాథమిక సూత్రాలను, సిద్ధాంతాలను మరియు అనువర్తనాలను స్పష్టంగా వివరించారు. ప్రత్యేకంగా యంత్ర అభ్యాసం, ప్రాక్టికల్ ప్రాజెక్టులు, సొల్యూషన్స్ ఆడాప్షన్ డేటా ప్రాసెసింగ్ గురించి పుస్తకం ప్రత్యేకంగా చర్చిస్తుంది. ఈ పుస్తకం విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు ఐటీ రంగంలో పనిచేసే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కృత్రిమ మేధస్సులో ఉన్న నూతన అవకాశాలను సవాళ్లను అర్థం చేసుకోవడానికి ఈ పుస్తకం మంచి మార్గదర్శిగా ఉంటుందని రచయితలు పేర్కొన్నారు. పుస్తకం అర్థం చేసుకోవడానికి సులభంగా ఉండే విధంగా వివరంగా రాసిన ఈ పుస్తకం, కృత్రిమ మేధస్సు రంగంలో ఉన్న విభిన్న అంశాలపై పూర్తిగా అవగాహన కల్పిస్తుంది.

# సాగునీటితోనే రైతుల సంక్షేమం

## ఎమ్మెల్యే వరదకు బికేఎస్ వినతి పత్రం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: రాయలసీమలో ప్రతిపాదించిన రిజర్వాయర్లను నిర్మించినప్పుడే ఈ ప్రాంతంలో సాగునీరు,తాగునీటికి ఇబ్బంది లేకుండా రైతులు ప్రజలు సుభిక్షంగా ఉంటారని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాలవరదరాజులరెడ్డికి ఆదివారం రాధనగర్‌లోని ఆయన స్వగృహంలో రైతులతో కలిసి భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి సహదేవరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సహదేవ రెడ్డి ఎమ్మెల్యేకుఈ ప్రాంత రైతు సమస్యలు తెలిపారు. కెసి ఆయకట్టు పరిధిలోని రైతులు అభివృద్ధి చెందాలంటే రాజోలి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల కడప జిల్లాలో సాగునీరు,తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న ముంపు రైతులకు ఎకరకు కనీసం 16 నుంచి 20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. గ్రామ నిర్వాసితులకు కూడా తగిన నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. వెంటనే రాజోలి రిజర్వాయర్ నిర్మాణం పనులు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలల్లో ముఖ్యమైనది సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలన్నారు.కుందూనది విస్తీర్ణలోభాగంగా రైతుల విద్యుత్ మోటార్లకు సంబంధించిన స్తంభాలను కూల్చివేయడం జరిగిందని వాటిని వెంటనే పునరుద్ధరించాలన్నారు వెల్లాల,కుమ్మర పల్లె,పగిడాల, కూలూరు,టంగుటూరు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు చోరీకి గురయ్యాయని వాటిని పోలీసుల సహకారంతో రికవరీ చేయించాలన్నారు. మైలవరం రిజర్వాయర్ నుండి సాగునీరు సరఫరా ఉన్న కాలువలకు మరమ్మతులు చేస్తే నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు .కృష్ణ బోర్డు ట్రిబునల్ ద్వారా వెంటనే రాష్ట్రం,రాయలసీమకు రావలసిన నీటి వాటలో ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ఈ సమస్యలపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి తో ఫోన్లో మాట్లాడారు.రాజోలు రిజర్వాయర్లో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేటట్లు చూడాలన్నారు ఈ రిజర్వాయర్ నిర్మాణం సంబంధించిన టెండర్ ప్రక్రియను సమీక్షించాలన్నారు.జిల్లాలోని శాసనసభ్యులు అందరు కలిసి రాజోలి నిర్మాణం జరిగేటట్లుగా ప్రత్యేక కృషి చేస్తామని ఈ సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే తెలిపారు.మైలవరం కాలువల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం నిధులతో పనులు చేయిస్తామన్నారు.అలాగే చోరీకి గురైన విద్యుత్ మోటార్లను రికవరీ అయ్యేలా స్థానిక పోలీసులకు తెలియజేస్తామన్నారు.అలాగే పురాతన వెల్లాల సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి రైతులతో కలిసి సహదేవరెడ్డి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బికేఎస్ అధ్యక్షులు హరిచంద్ర రెడ్డి, కార్యదర్శి తులసీశ్వర్ రెడ్డి, లీలావతి,రైతు సంఘం జిల్లా నాయకులు సుబ్బిరెడ్డి,బాల వెంకటరెడ్డి,రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,కేశవరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి తో పాటు రాజుపాళెంమండలంలోని గోపల్లె, తొండలదిన్నె, చిన్న శెట్టిపల్లె, కొట్టాల, టంగుటూరు, పొట్టిపాడు, ప్రొద్దుటూరు, బొల్లవరం, కాకిరేనిపల్లె తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణపై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణపై బహిష్కృత నేతలు ఆస్కార్ రావు, శ్రీకాంత్ లు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, కార్యదర్శి సుదర్శన్ రెడ్డిలు పేర్కొన్నారు. కడప నగరంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సూర్యనారాయణ ను పహిష్కరించారంటూ ప్రత్యేకించి పత్రికా ప్రకటన చేయడం సిగ్గుచేటు అన్నారు. సూర్యనారాయణ పై వారు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరఫున తాము ఖండిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం సూర్యనారాయణపై అక్రమ కేసులు బనాయించిందని వారు ఆరోపించారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల కోసం సూర్యనారాయణ పోరాటం చేస్తుంటే వారు మాత్రం వైసీపీ నాయకులతో కుమ్మక్కై వారికి వంత పాడటం శోచనీయమన్నారు. వైసీపీ నాయకులతో అంట కాగుతూ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతీసేలా వ్యవహరించడం తగదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ పార్టీకి మేలు చేకూరేలా ఉద్యోగుల సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం బాధ్యతాయుత రాహిత్యమన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించిన తీరు అందరికీ తెలుసన్నారు గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేసి వ్యక్తిగతంగా సంఘ పరంగా కేసులు ఎదుర్కొన్న సూర్యనారాయణ ను ఎవరు ఏమీ చేయలేరని వెల్లడించారు. ఇప్పటికైనా సూర్యనారాయణ పై ఆస్కార్ రావు, శ్రీకాంత్ లు చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### జేవివి జిల్లా అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత



పోరుమామిల్ల, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత , పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జన విజ్ఞానవేదిక జిల్లాఅధ్యక్షులు పోలంకి శ్రీరాములు,రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ లు అన్నారు. ఆదివారం పోరుమామిళ్లలోని గ్రంథాలయంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లైబ్రేరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలన్నారు. పెట్రోల్,డీజిల్ వంటి ఇంధనాలను వాహనాలలో వినియోగించినప్పుడు విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ల వలన భూఉపరితలం వేడెక్కుతుందన్నారు. తక్కువ దూరం ఉంటే నడవడం, సైకిళ్లను ఉపయోగించాలన్నారు.మన అవసరాల కోసం చెట్లను, అడవులను నరకడం మానుకోవాలన్నారు. ప్రకృతిని రక్షించుకుంటే భవిష్యత్తును కాపాడుకోవచ్చునని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే దానివలన మనకు వందరెట్లు లాభదాయకం అన్నారు.చెట్ల నుండి లభించే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఆహారంలో తీసుకోవడం వలన మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే రాగి జావా,వేరుశనగ చిక్కీలు తప్పక తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లలోని తినుబండారాలను,బేకరీ షాపులలో విక్రయించే ఫాస్ట్ ఫుడ్ పదార్థాలనుతినడం మానుకోవాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరూ తమ విధి,బాధ్యత, కర్తవ్యం గా భావించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె వివి నాయకులు గఫార్, గుడిమె గురయ్య, ఖాసీంవల్లి, ఇన్నయ్య, పీర్ బాష, విద్యార్థులు,గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# నేటి నుండి రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనం

### - స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి
### - ఏపీ రైతు సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి.ఈశ్వరయ్య,కెవివి ప్రసాద్




మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : జూలై 29, 30, 31 తేదీలలో మూడు రోజుల పాటు మదనపల్లి పట్టణం ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో జరగునున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్రస్థాయి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి.ఈశ్వరయ్య,కెవివి ప్రసాద్ కోరారు. ఆ మేరకు ఆదివారం మదనపల్లి స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య,కెవివి ప్రసాద్ మాట్లాడుతూ మొదటి రోజు సోమవారం వ్యవసాయ రంగం - సవాళ్లు -ప్రభుత్వాల బాధ్యత అనే విషయం పై సెమినార్ జరుగుతుందని,ఈ సెమినార్ కు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ,అఖిత భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య,మాజీ వ్యవసాయ శాఖామాత్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, విశ్రాంత సిబిఐ జాయింట్ డైరెక్టర్ జె.డి. లక్ష్మీనారాయణ,ఇతర రాష్ట్ర రైతు నాయకులు హజరతున్నారని తెలిపారు.మూడు రోజుల పాటు మదనపల్లిలో జరిగే రైతు సమ్మేళనంలో రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు రైతాంగ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పారని,స్వామి నాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తామని,ఇతర రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు జరపడం లేదని విమర్శించారు.దేశంలో దాదాపు 500 రైతు సంఘాలకు పైబడి దాదాపు సంవత్సరం పాటు డిల్లీ నగర సరిహద్దుల్లో రైతాంగం పెద్ద ఎత్తున పోరాటం ఫలితంగా రైతాంగ మూడు నల్ల చట్టాలు రద్దు చేశారని తెలిపారు.రాయలసీమ జిల్లాలో పెండింగులో ఉన్న తాగునీటి,సాగునీటి ప్రాజెక్టులు హంద్రీ - నీవా ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు తోపు కృష్ణప్ప,సాంబశివ,సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి,ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,రెడ్డి,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కాలేయ వ్యాధిపై అవగాహనా ర్యాలీ

### మండల ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య



చాపాడు, మేజర్ న్యూస్ : ప్రపంచ పచ్చకామెర్ల వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని చాపాడు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య చాపాడు గ్రామ పరిధిలోని వైద్య సిబ్బందితో, ప్రజలతో ర్యాలీలు, సమావేశాలు జరపడమైనది, ఈ సందర్భంగా రాఘవయ్య మాట్లాడుతూ హెపటైటిస్ బి, హెచ్ఐవి, ఎయిడ్స్ కన్నా ప్రమాదమని, హెపటైటీస్ బి వ్యాధి ఒకరి నుంచి ఒకరికి రక్త మార్పిడి వలన రక్తము కలుషితం వలన, వచ్చునని ప్రజలకు తెలియజేశారు. దీనికి నివారణ ఒకటే మార్గమాని, హెపటైటిస్ బి వ్యాక్సిన్ చిన్నపిల్లల్లో పుట్టిన రోజు 24 గంటల లోపల వేయాలని, అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు రొటీన్ వ్యాక్సినేషన్ లో భాగంగా వేయవలెనని పేర్కొన్నారు.ఈ పచ్చ కామెర్ల వ్యాధి ప్రజల్లో అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బాబురెడ్డి, యంఎల్ హెచ్ పి రమేష్, ఏఎన్ఎం, స్రవంతి, ఆశా కార్యకర్త పెర్సీ మరియు ప్రజలు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, PENCHALAIAH (OLD NAME), R/O. H.NO. 2/225-A, B S NAGAR, RAJAMPET (T),(M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS KAKE PENCHALAIAH (NEW NAME) S/O. KAKE SUBBAIAH .

**CHANGE OF NAME**

I, KAKE PENCHALAIAH, S/O KAKE SUBBAIAH, R/O. H.NO. 2/225-A, B S NAGAR, RAJAMPET (T),( M), ANNAMAYYA (DT), A P., HEREBY CHANGED MY DAUGHTER NAME AS FROM WARSHINI KAKE (OLD NAME) TO KAKE VARSHINI (NEW NAME).

# మానవత సేవలు అభినందనీయం

## ప్రభుత్వ వెటర్నరీ వైద్యులు సాజీద్ బాషా



వేంపల్లె, మేజర్‌న్యూస్: మానవత ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవలు అభినందనీయమని వేంపల్లె ప్రభుత్వ వెటర్నరీ వైద్యులు సాజీద్ బాషా అన్నారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన మాసాంతర సమావేశంలో ఆయన హజరై మాట్లాడారు. సమాజంలోని పేదలు, అనాధలు, నిస్సహాయులకీ మానవత అండగా నిలవడం హర్షణీయమన్నారు. మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం మానవత శాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా వివిధ రకాల విద్యా, వైద్య పరమైన సేవలతో పాటు మూగజీవాల రక్షణ, మొక్కల పెంపకం, అనాధల పట్ల శ్రద్ధ చూపడం లాంటివి సేవలు అందించేందుకు మానవత కృషి చేస్తుందన్నారు. అలాగే ప్రతి మాసం మాసాంతర సమావేశం ఏర్పాటు చేసి చేయబోయే కార్యక్రమాలపై దిశ నిర్దేశాలు నిర్దేశించుకుని ముందుకు వెళ్తామన్నారు. రానున్న శ్రావణ మాసంలో గండి దేవస్థానానికి కాలినడకన వెళ్లే భక్తుల కోసం అన్నదానం, త్రాగునీరు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, కన్వీనర్ రంగారెడ్డి, అధ్యక్షుడు శ్రావణ్, రీజనల్ ఛైర్మన్ బాలాజీ, డైరెక్టర్లు డాక్టర్ రంగయ్య, డాక్టర్ రాజారాం, బొజ్జ అనిల్ రెడ్డి, కోశాధికారి శ్రీకళ, సభ్యులు గోవర్ధన్, గంగయ్య, గోపి, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బారెడ్డి పై చర్యలు తీసుకోవాలి

## సుధాకర్‌కు ఉద్యోగం ఇవ్వాలి



కడప అర్బన్ మేజర్ న్యూస్: బద్వేలు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి పాఠశాల హెడ్మాస్టర్ వెంకట సుబ్బారెడ్డి పై చర్యలు తీసుకోవాలని సుధాకర్ ను మళ్ళీ ఉద్యోగంలో చేర్చుకోవాలని దళిత నాయకులు నారాయణ, ఎస్సీ ఎస్టీ హ్యూమన్ రైట్స్ ఫోరం కన్వీనర్ జె వి రమణ లు డిమాండ్ చేశారు ఆదివారం నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు గత పది సంవత్సరా లు మాగి పోగు శౌరి అనే వ్యక్తి పగలు, రాత్రి ఆ పాఠశాలకు వాచ్ మెన్ గా పనిచేసేవాడని అయితే హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి శౌరి నుంచి కులం పేరుతో దూషిస్తూ వేధింపులకు గురి చేయడం తో మనస్తాపం చెంది చనిపోయారని తెలిపారు కులం పేరుతో దూషించిన సుబ్బారెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ విషయంలో వామ పక్ష పార్టీలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు కలిసి నిజనిర్ధారణ కమిటీ ఆధ్వర్యంలో విచారించగా వాస్తవమని తేలిందని చెప్పారు దీంతో శౌరి కుమారుడు సుధాకర్ కు ఆ ఉద్యోగాన్ని ఇవ్వడం జరిగిందని చెప్పారు అయితే మళ్ళీ సుధాకర్ ను వెంకట సుబ్బారెడ్డి కులం పేరుతో దూషిస్తూ వేధింపులకు గురి చేయడమే కాకుండా ఉద్యోగం నుంచి తొలగించారని చెప్పారు తిరిగి సుధాకర్ కు ఉద్యోగం ఇవ్వక పోతే ఆయన కుటుంబానికి అండగా నిలబడి పోరాటం చేస్తామని చెప్పారు సుబ్బారెడ్డి వేధింపుల విషయాన్ని కలెక్టర్, ఎస్పీ ల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు అనంతరం బాధితుడు సుధాకర్ మాట్లాడాతూ తన తండ్రి లాగే తనను కూడా కులం పేరుతో దూషిస్తూ వేధింపులకు గురి చేయడమే కాకుండా ఉద్యోగం నుంచి తొలగించాడని ఆవేదన వ్యక్తంచేశా రు తన భార్య వికలాం గురాలని ఇద్దరు ఆడపిల్లలు గల తనకు అధికారు లు స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు ఈ సమావేశంలో సుధాకర్ భార్య వరాలు, పిల్లలు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన సిఎం



కడప సిటి, మేజర్‌న్యూస్: తమ పెన్షనర్ల సమస్యల పై ముఖ్య మంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆంధ్ర పెన్సనర్స్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి డి సుభాన్, గౌరవాధ్యక్షులు టి.నారాయణలు అన్నారు ఆదివారం నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు తాము గత 25 వతేదీ తమ పెన్సనర్స్ సమస్యల పై ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా చాంబర్లోకి పిలిచి సానుకూలంగా స్పందించారని చెప్పారు. తమకు సంబంధించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ త్వరలో మంజూరు చేస్తామని చెప్పారన్నారు పెన్షనర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చారని తెలిపారు ఉద్యోగులకు, తమ పెన్సనర్స్ 1 వ తేదీనే జీతాలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు అంతే కాకుండా తమకు సిఎంను కలవడానికి అప్పాయింట్ ఇప్పించిన విజయవాడకు చెందిన టి.జి.జనార్ధన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ సూర్య నారాయణ ఆచారి, సభ్యులు వెంకట సుబ్బయ్య, గంగయ్య, బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా మార్ట్ చంద్రన్న మహిళా మార్ట్ పేరుతో కొనసాగాలి

## రాష్ట్ర టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఉన్న మహిళా మార్ట్ కు చంద్రన్న మహిళా మార్ట్ పేరు పెట్టాలని రాష్ట్ర టి ఎన్‌టియుసి అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మహిళా మార్ట్‌కు గత వైకాపా ప్రభుత్వంలో జగనన్న మహిళ మార్ట్ అని అధికారులు పేరు పెట్టారని ఆయన అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జగనన్న మహిళా మార్ట్ అనే పేరును తొలగించి మహిళా మార్ట్ అనే పేరు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇదే అధికారులు చంద్రన్న మహిళ మార్ట్ అని పేరు ఎందుకు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. అధికారులు వెంటనే మహిళ మార్ట్‌కు ఉన్న బోర్డుకు చంద్రన్న మహిళ మాత్రమే పేరు పెట్టాలన్నారు. ఇక్కడ పనిచేసే అధికారులు ఒక పార్టీకే కొమ్ముకాస్తున్నారని దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుందన్నారు. జగనన్న మార్ట్ ను, చంద్రన్న మార్ట్‌గా మారిస్తే తప్పేముందని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బోర్డుపై పేరు మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# 23వ రోజుకు చేరిన విరాట పర్వం



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ఆదివారం విరాట పర్వము పఠనం 23 వ రోజు కు చేరింది. ఆగష్టు 4 వరకు ఈ విరాట పర్వం పఠనం కొనసాగిస్తూ వరుణ దేవుని కాటక్షం కొరకు ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని. శ్రీ మద్భవగిత ధర్మ ప్రచార శ్రీవారి ఆలయ కమిటీ వారిచే ఈ కార్యక్రమం జరగనున్నది. పులివెందుల బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ నాగేంద్రమ్మ వేముల మండలం పెద్ద జూటూర్ రవీంద్రరెడ్డి పఠనం గావించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ అమలు ఎప్పుడు?

## 45 రోజులు గడుస్తున్నప్పటికీ అతిగతి లేదు

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి మేనిఫెస్టోలోని అన్నదాత సుఖీభవ పథకం అమలు ఎప్పుడు? అని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, సిఎం చంద్రబాబును ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు టిడిపి కూటమి సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టిందని, అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతు కుటుంబానికి ప్రతి ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. రైతులు నమ్మి ఓట్లు వేశారన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేందుకు అన్నదాత సుఖీభవ పథకం ప్రధాన కారణమన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి 45 రోజులు గడుస్తున్నప్పటికీ అతిగతి లేదన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ ప్రారంభమై సగం సీజన్ అయిపోయిందని, ఏరువాక పూర్ణిమ కూడా ముగిసిందన్నారు. ఆయా ప్రాంతాల్లో వానలు, వరదల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులు, కౌలు రైతులకు వెంటనే అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

**వ్యవసాయ జీఓ 22 రద్దు చేయాలి..**

గత వైకాపా ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ జీఓ 22 రద్దు చేయాలని తులసిరెడ్డి అన్నారు. ఈ జీఓను కాంగ్రెస్, వామపక్షాలు వ్యతిరేకించార న్నారు. వెంటనే ఆ జీఓను రద్దు చేసి, శ్రీకాకుళం జిల్లాల్లో వ్యవసాయ మో టాంల్లకు బిగించిన మీటర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డి.జి.రామమూర్తికి రొమ్మాల మునికృష్ణారెడ్డి స్మారక ప్రతిభా పురస్కారం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : భరతముని ఆర్ట్స్ అకాడమీని స్థాపించి శ్రీకాళ హస్తి,మదనపల్లె,బెంగళూరు,హైదరాబాద్ తదితర ప్రాంతాలలో ప్రతి ఏటా ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్,ఆదర్శ వనిత అవార్డ్స్,కళారత్న అవార్డ్స్ అందిస్తూ నెలనెల ఓ వెన్నెల కార్యక్రమాలతో విశిష్టమైన కళా,సాంస్కృతిక సేవలు అందించిన రొమ్మాల మునికృష్ణారెడ్డి పేరిట ప్రతిఏటా ప్రజా చైతన్య స్రవంతి, మదనపల్లె వారు అందిస్తున్న స్మారక ప్రతిభా పురస్కారం-2024ను ఆదివారం మదనపల్లె ప్రశాంత్ నగర్ యందలి జ్ఞానోదయ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల సెంట్రల్ హాల్ యందు జరిగిన ఒక విశిష్ట కార్యక్రమంలో పోలీసు శాఖలో నిబద్ధతతో వృత్తిబాధ్యతలను నిర్వర్తిస్తూ,తన ప్రవృత్తి ద్వారా యాంకరుగా, మిమిక్రీ ఆర్టిస్టుగా విద్యార్థినీ విద్యార్థులకు, వ్యక్తులకు మోటివేషన్ ద్వారా సామాజిక బాధ్యతలను, క్రమశిక్షణలను గూర్చి వివిధ రకాలుగా వివరిస్తూ సంఘసేవ చేస్తున్న డి.జి.రామ్మూర్తికి ప్రదానం చేశారు.సభా అధ్యక్షత వహించిన డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు రొమ్మాల ముని కృష్ణారెడ్డి ద్వారా మదనపల్లెకు లభించిన వివిధ సాంస్కృతిక సేవలను గూర్చి వివరించారు. సభ నిర్వాహకులైన టీఎస్ఏ కృష్ణమూర్తి పోలీసుశాఖలో ఉత్తమ ఉద్యో గిగా, ప్రవృత్తిపరంగా ఉత్తమ సామాజిక సేవాతత్పరులుగా రామమూర్తి జీవన ప్రస్థానాన్ని పూర్తి విశదంగా తమ ప్రసంగంలో సభికులకు తెలియజేశారు. భరతముని ఆర్ట్స్ అకాడమీ ముని కృష్ణారెడ్డి ద్వారా తాము జరిపిన కార్యక్రమాలను, తాము పొందిన కళారత్న అవార్డును గురించి అనేక జ్ఞాపకాలను వివరించిన పిదప రామ్మూర్తి వృత్తి పట్ల,సమాజ సేవ పట్ల తమకున్న ఆశయాలను,ఆదర్శాలను గూర్చి తమ ప్రసంగంలో విపులీకరించారు.చైతన్య భారతి సంపత్ కుమార్,జ్ఞానోదయ కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్ రావు,కురలి వెంకటరమణ,స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ శకుంతలమ్మ, జ్ఞానోదర్,వి.ఎం.నాగరాజు,లైబ్రేరియన్ వసంత కుమారి,జి.రామ్మోహన రెడ్డి,పండిత వాసా కృష్ణమూర్తి,విశ్రాంత ఎంఈఓ ఎస్.రంగనాథాచార్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ స్టేట్స్ సెక్రటరీ ఎన్.ముని గోపాల కృష్ణ,ఆర్.జగన్మోహన్,జి.శ్రీధర్,ఎన్.శ్రీనివాసులు నాయుడు,ఆలూరి సురేష్, హరినాథ్ బాబు,గోపాల కృష్ణమూర్తి తదితరులు రామమూర్తిని అభినందిస్తూ ప్రసంగించారు.ప్రజా చైతన్య స్రవంతి ప్రతిభా పురస్కారం-2024తో ఘనంగా రామ్మూర్తిని సన్మానించగా,పుర ప్రముఖుల సైతం కొందరు సన్మానించారు. కార్యదర్శి ధర్మాధిపతి నాగభూషణ రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# జిల్లా సమస్యలపై కృషి చేస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో జమ్మలమడుగు ఆర్టీవో శ్రీనివాసల అధ్యక్షతన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు , జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ లోతేటి శివశంకర్ రెవెన్యూ డివిజనల్ లో పనిచేస్తున్న అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీ నీరు, సానినిటేషన్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గం లో ఉన్న గ్రామాల సమస్యలు, మండల స్థాయి సమస్యలు వివరాల అందజేయాలని ఎంపీడీవో ,ఎమ్మార్వోలకు ఆదేశాల అందించారు. జిల్లాలోని సమస్యలు ఏవైనా తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రజలందరికీ వైద్యం విద్య ఆరోగ్యం అందేలా చూడటం లో వైద్య అధికారులు కృషి చేయాలని కోరారు. అనంతరం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలు, మునిసిపల్ సమస్యలు, గ్రామస్థాయి సమస్యలు, త్రాగు సాగు నీటి కోసం , పారిశ్రామిక అభివృద్ధి కొరకు, విద్యుత్తు ప్రొడక్షన్ సోలార్ ద్వారా పెంచటం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ శాంతిభద్రతలపై అధికారులతో సమీక్ష



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలియజేశారు. అనంతరం జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ స్థాయిలో వచ్చేటువంటి అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కృప చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# అనుమతులు ఒక చోట.. వ్యాపారం మరోచోట..

### మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్బీ కూటి కోసం కోటి విద్యలు,మరి భారీగా వ్యాపారం చేసే వారి విద్యలు,జిమ్మిక్కులు ఎలా ఉంటాయో మాధవరం లో జాతీయ రహదారి పై వస్త్ర దుకాణాలు నిర్వహిస్తున్న కొందరు యజమానులను చూస్తే ఇట్టే అర్థం అవుతుంది. ఇప్పటికే మాధవరం లో ఉప్పరపల్లి ప్రాంతంలో జాతీయ రహదారిపై వస్త్ర దుకాణాల భవన నిర్మాణాలపై అనేక ఆరోపణలు వచ్చాయి. అలాగే అధికారులకు ఫిర్యాదు చేయడం, అధికారుల వద్ద విచారణ జరుగుతుండడం, భవనాలు నిర్మించడం సబబ కాదా అనేది అధికారుల వద్ద పెండింగ్ ఉండడం అందరికీ తెలిసిన విషయమే. ఈ విషయంలో రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకొని ఎప్పటికప్పుడు అధికారులను మేనేజ్ చేసుకుంటూ తమ వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా బాగానే మేనేజ్ చేసుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఇక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న రెండు వస్త్ర దుకాణాలపై నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. భవన నిర్మాణాలు, ఇతర విషయాలు పక్కన పెడితే ప్రస్తుతం వారు జీఎస్టీ అధికారులను కూడా పక్క దారి పట్టించారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. వినిపించడమే కాదు బహిరంగంగా కొందరు నేరుగాని అధికారులకు ఫిర్యాదు చేశారు. జిఎస్టి అనుమతులు ఒక ఇంటి నెంబర్తో తీసుకుని వ్యాపారాలు మాత్రం ఎటువంటి డోర్ నెంబర్ లేని భారీ బవంతులలో నిర్వహిస్తూ జిఎస్టి అధికారులను కూడా మాయ చేసారని పలు ఆరోపణలు వస్తున్నాయి.

### జీఎస్టీ అనుమతి ఒకచోట, వ్యాపారం మరోచోట

మాధవరం లో కోట్లలో వ్యాపారం నిర్వహిస్తున్న రెండు వస్త్ర దుకాణాలు వ్యాపారం నిర్వహించుకునేందుకు జీఎస్టీ అధికారులకు దరఖాస్తు చేసుకున్న సమయంలో ఇచ్చిన చిరునామా ప్రస్తుతం వారు వ్యాపారం చేస్తున్న చిరునామా వేరుగా ఉండడంతో ప్రస్తుతం ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లింది. మాధవరంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి ఈశ్వర్ సిల్క్స్, శ్రీ వెంకటేశ్వర హ్యాండ్లూమ్స్ వస్త్ర దుకాణాలు కోట్లలో టర్నోవర్తిస్తున్నాయి. అయితే ప్రస్తుతం వారు నిర్వహిస్తున్న భవంతులకు అసలు డోర్ నెంబర్లే లేకపోవడం, వారు జీఎస్టీ అధికారులకు ఇచ్చిన చిరునామా వేరుగా ఉండడం చూస్తుంటే అయ్యవారిలో లీలలు ఇంతింత కాదయ్యా అన్నట్లు పరిస్థితి తయారైంది. సాయి ఈశ్వర్ హ్యాండ్లూమ్స్ వారు జీఎస్టీ అధికారుల నుండి తీసుకున్న అనుమతుల సమయంలో తమ చిరునామా 1/6బి, ఉప్పరపల్లి కొత్త మాధవరం సిద్ధవటం మండలం అనే చిరునామాతో తీసుకున్నారు. అలాగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర హ్యాండ్లూమ్స్ వారు జీఎస్టీ అనుమతి తీసుకునే సమయంలో 1/38-1 ఉప్పరపల్లి, కొత్త మాధవరం సిద్ధవ



టం మండలం పేరుతో అనుమతి తీసుకున్నారు. మరి జిఎస్టి తీసుకున్న అనుమతుల ప్రదేశాలలో వ్యాపారాలు చేసుకోకుండా ఎటువంటి డోర్ నెంబర్లు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా భారీ భవంతులలో ఎలా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరి భారీగా వస్త్ర దుకాణాలను ఏర్పాటు చేసి నిబంధనలు తుంగలో తొక్కి, జీఎస్టీ అధికారులను కూడా మాయ చేసిన వ్యాపారస్తులను చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు మరి ఇతరుల విషయంలో కూడా అలాగే వ్యవహరిస్తే మంచిదని, కేవలం చిన్న చిన్న వ్యాపారులకు మాత్రమే నిబంధనలు ఉన్నాయా ఇలాంటి భారీ వ్యాపారస్తులకు ఎటువంటి నిబంధనలు వర్తించవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో?

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఈ రెండు వస్త్ర దుకాణాలపై జీఎస్టీ అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో చూడాలని పలువురు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న కొందరు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అనేకమంది నెత్తి నోరు బాదుకుంటున్న నాయకుల ఒత్తిడితో అధికారులు గతంలో గుర్తు చప్పుడు కాకుండా పనిచేసారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడం తో మరి నిబంధనలు మేర వ్యవహరించని వస్త్ర దుకాణాలపై చర్యలు తీసుకుంటారో లేక గుర్తు చప్పుడు కాకుండా భారీ వ్యాపారస్తులు కాబట్టి వారికి మినహాయింపులు చేతులు తడుపుకుంటారో వేచి చూడాలి. మొత్తానికి మాధవరం ప్రాంతంలోని వస్త్ర దుకాణాలలో కొందరు నిజాయితీగా వ్యాపారాలు చేస్తుంటే మరికొందరు మాత్రం మసిపూసి మారేడు కాయ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించడంలోనూ వారి తీరు మసి పూసి మారేడు కాయ చేయడమే. చూద్దాం అధికారుల చర్యలు ఏమటో..

# దొంగతనం కేసులో ముద్దాయిలు అరెస్టు

**ఆభరణాల విలువ సుమారు రూ. 4.80 లక్షలు : పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్**

వేంపల్లె మేజర్న్యూస్: ఇటీవల వేంపల్లె పట్టణంలో జరిగిన దొంగతనం కేసులో షేక్ జాఫర్, సయ్యద్ సాదక్ అనే ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేంపల్లె పట్టణం బండల ఉత్తన్న వీధిలో నివాసముంటున్న సయ్యద్ నూర్జహాన్ ఇంట్లో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఇంటి బీగం పగలగొట్టి ఒక బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు దొంగిలించినట్లు ఆమె పోలిసులకు ఫిర్యాదు చేశారన్నారు. వీటి విలువ సుమారు రూ. 4.80 లక్షలు ఉంటుందన్నారు. అం దులో బంగారు ఆభరణాలు నల్లపూసల దండ, లాంగ్ చైన్, చెవి కమ్మలు, రాళ్ల పాపిడి బిళ్ల, చంప సవరాలు, ఉంగరాలు ఉన్నాయన్నారు. వెండి ఆభర ణాలు కాళ్ల పట్టీలు, కడియాలు, జామర్లు, దీపాలు, మెహంది, బ్రాస్లేట్, ఉంగరాలు ఉన్నాయన్నారు. సయ్యద్ నూర్జహాన్ తన చిన్న కొడుకు, కోడలు సౌదీ అరేబియాకు వెళ్తూ.. తమ వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను బీరువాలో బద్రపరచమని చెప్పారు. ఈ క్రమంలో నూర్జహాన్ కడపలోని తన కూతురు వద్దకు గత నెల 19న వెళ్లి, తిరిగి ఈనెల 26న ఇంటికి వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు బీరువాను పగలగొట్టి ఆభరణాలు దొంగిలించినట్లు గుర్తించిందన్నారు. అనంతరం వేంపల్లె పోలీసు స్టేషన్లో ఆమె ఫిర్యాదు చేయడంతో పోలీసులు



విచారణ చేపట్టి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పాపాగ్నీ నదిలో ఉన్న బ్రి డ్జి దగ్గర ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని స్టేషన్ తరలించామన్నా రు. అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్ విధించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసును ఛేదించిన సిఐ చాంద్ బాషా, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన వర్మ, కానిస్టేబుళ్లు మహేష్, కిరణ్ లను డిఎస్పీ అభినందించారు.








సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

సూర్య
www.SURYAA.com
29 సోమవారం, జులై 2024

# మానసిక రుగ్మతలను రూపుమాపాలి

## ప్రతి పాఠశాలలో సైకాలజిస్టును నియమించాలి
## ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్



రాజుపాళెం, మేజర్‌న్యూస్: చిన్నపిల్లల్లో మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రతి పాఠశాలలో సైకాలజిస్టును రాష్ట్ర ప్రభుత్వం నియమించాలని రాయలసీమ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ చిన్న చిన్న విషయాలకు కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడి కానరాని లోకాలకు వెళ్ళిపోతున్నారన్నారు. పాఠశాలలో టీచర్ కొట్టారని, సెల్ ఫోను, సైకిల్ కొనివాలేదని తదితర కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పాఠశాలలో సైకాలజిస్ట్ నేర్పించే పాటల వల్ల ఇలాంటివి జరగకుండా చూడవచ్చు అన్నారు.సమాజంలో ప్రస్తుతం మనిషిని మనిషిగా చూడడం లేదని సొంత బంధువులు అన్నదమ్ముల మధ్య జరిగే గొడవలకు హత్యలకు దారి తీస్తున్నాయన్నారు.అలాగే సంసారంలో భార్యాభర్తల మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు కూడా ఆత్మహత్యలు బంధాలను విడిచిపెట్టి దూరంగా వెళ్ళిపోతున్నారన్నారు. దీనివల్ల వారిపిల్లలను అనాథలుగా మారుస్తున్నారని, వీటిని అన్నిటిని అరికట్టాలంటే చిన్న వయసులోనే పాఠశాలల్లో సైకాలజిస్ట్ ద్వారా మానసిక రుగ్మతలను రూపుమాపాలని విజ్ఞప్తి చేశారు

# గ్రామ సేవకుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అర్కటవేముల గ్రామ సేవకుడు కొంగోలి విలియం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతి చెందిన గ్రామ సేవకుని కుటుంబానికి దహన సంస్కారాలు నిమిత్తం ఇన్‌చార్జి తహశిల్దార్ ఆదేశాల మేరకు రూ 15,000వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన కుమారునికి మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ రఫీ అందజేశారు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాపం తెలిపారు ఆయా గ్రామాల గ్రామరెవెన్యూ అధికారులు, గ్రామ సేవకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న లారీ చాప్టర్ -1విడుదల




కడప కల్చరల్, మేజర్‌న్యూస్: లారీ చాప్టర్ -1 ఆగస్టు 2 వతేదీన విడుదల కాబోతోందని ఆ సినిమా ను అందరూ చూసి తనను ఆశీర్వాదించాలని ఆ సినిమా హీరో శ్రీకాంత్ రెడ్డి ఆసం తెలిపారు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తాను జిల్లాలోని బి మఠం మండలం అమగంపల్లె కు చెందిన వాడినని సినిమా అవకాశాల కోసం హైదరా బాద్ లో స్థిరపడ్డానని చెప్పారు తాను ఈ సినిమా కు రచయితగా, దర్శకుడిగా కూడా పని చేశానని చెప్పారు ఈ సమావేశంలో హీరోయిన్ చంద్ర సిక ,వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన మెగా వైద్య శిబిరం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని రామేశ్వరం రోడ్డు లో శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం వరల్డ్ హెల్త్ డెవలప్మెంట్ అండ్ హ్యూమన్ రైట్స్ ఫోరమ్ కర్నాటక వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రామేశ్వరం రోడ్డులోని శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో డాక్టర్ సాదిక్ బాష ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రెండు రోజుల మెగా వైద్య శిబిరం ఆదివారంతో ముగిసింది. ప్రజల నుండి ఈ మెగా హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. హీలర్స్ సాదిక్ భాషతో పాటు నసీరుద్దీన్, అష్య, ముసద్దిక్ పాషా, సుబాన్, సుబ్రమణ్యం ఆచారి, కరిమూన్ రెండు రోజుల పాటు దాదాపు 800 మందికి పైగా చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య బృందానికి, కళ్యాణ మండపం అధ్యక్షుడు బండారు రఘురామయ్యకు స్నేహా సేవా సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మన ప్రజా సేవా సమితి అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖులు జింకా సుబ్రమణ్యం, గజ్జల వెంక టేశ్వర రెడ్డి, మేఐ హెల్ప్‌యు ఫౌండేషన్ అధ్యక్షుడు మోరే లక్ష్మణరావు, రమణాచారి పాల్గొన్నారు.

# త్వరలో జనవాణి కార్యక్రమం



రాజంపేట మేజర్ న్యూస్. త్వరలో రాజంపేటలో జనావాణి కార్యక్రమం ప్రారంభిస్తామని రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవాని కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ప్రజా సమస్యలపై అర్జీలు తీసుకొని సమస్యల పరిష్కారం దిశగా ముందుకెళ్తామని పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును పునరుద్ధరించాలని మంత్రి కి వినతి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రతి నిత్యం ప్రమాదపుటంచున పోరాడే ప్రైవేట్ విద్యుత్ కార్మికులు మరియు 45 రకాల యితర భవన నిర్మాణ కార్మికుల జీవితబీమా నిమిత్తం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వివాహ బహుమతి, ప్రసూతి ప్రయోజనం, వైకల్య ఉపశమనం, ప్రాణాంతక ప్రమాద ఉపశమనం, సహజ మరణ ఉపశమనం, అంత్యక్రియల ఖర్చులు, పింఛను పథకాలు కాకుండా వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణ లాంటి సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి భవన నిర్మాణ కార్మికులనందరినీ గత ప్రభుత్వాలు ఆదుకుంటే అబద్ధపు వాగ్దానాలతో, అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన వైఎస్.జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం మన భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి గడచిన ఐదేళ్ళలో సెస్ రూపంలో మాకు రావలిసిన దాదాపు ? 1970 కోట్ల రూపాయిలు నిధులను పక్కదారి మళ్ళించి పథకాల పేరుతో స్వాహా చేయడమే కాకుండా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం కింద యిచ్చిన పనిముట్లు యివ్వకుండా, కార్మికులకు యేమైనా ప్రమాదాలు జరిగితే వచ్చే లాభాలు నిలిపివేసి, సహజ మరణానికి సంబంధించిన క్లెయిమ్స్ కూడా గత ఐదేళ్ళూ మంజూరు చేయకపోగా అధికారంలోకి వచ్చిననాటి నుండి కార్మికులను చిన్నచూపు చూడడమే కాకుండా ఒకపక్క కరోనా లాంటి మహమ్మారితో మన కార్మికుల కుటుంబాలు కుదేలై ఇంటి అద్దెలు కట్టలేక, కనీసం పూట కూడా గడవని పరిస్థితుల్లో మేము వుంటే మరోవైపు ఇసుక, సిమెంట్, స్టీల్ ధరలు ఆకాశమంత ఎత్తుకు పెంచివేసి మాకు పనులు లేకుండా చేసి, మమ్మల్ని పస్తులు పెట్టిన వైనాన్ని గుర్తుచేస్తూ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడినందున మన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును తిరిగి పునరుద్ధరించి, మాకు రావలసిన నిధులు వెంటనే విడుదల చేయించి సదరు కార్మిక సోదరసోదరీమణులకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని న్యాయ మరియు మైనారిటీ సంక్షేమశాఖామాత్యులు ఎన్.ఎమ్.డి.ఫరూఖ్ నంద్యాలలోని ఆయన కార్యాలయంలో ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోషియేషన్ జ్ఞాపిక, శాలువాతో పాటు వినతిపత్రం అందించడంతో తక్షణమే స్పందించిన ఆయన రానున్న శాసనసభ సమావేశాల్లో మీ విషయం ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, కడపజిల్లా ఎలక్ట్రీషియన్ అసోషియేషన్ మాజీ ప్రధానకార్యదర్శి ఎక్కలూరు ఆంజనేయులు, సీనియర్ ఎలక్ట్రీషియన్ తాళ్ళమాపురం కె.దస్తగిరి, సిజె.సమర, నంద్యాల ఎలక్ట్రీషియన్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు ఎన్.ఎమ్.డి.రఫీలు పాల్గొన్నారు.

# సీట్లు ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించి ప్రజలను మభ్యపెట్టారు




ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ మంగంపేటలో మంగంపేట గ్రామస్తులకు ఉద్యోగస్తుల పిల్లలకి ఏ ఒక్కరికి పిల్లలకి సీట్లు ఇవ్వకుండా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు పరీక్షలు నిర్వహించి ప్రజలను సంతోషపెట్టారే తప్ప ఏ ఒక్కరికి సీట్లు ఇవ్వలేదని సమతా సైనిక ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు చోడవరం సుబ్బ నరసయ్య ఏపీఎండిసి సిపిఓ తీరుపై మండిపడ్డారు సిపిఓ పక్షపాత ద్వారనీతో వ్యవహరించి ఎస్సీ ఎస్టీల పిల్లలకి ఏ ఒక్కరికి సీటు ఇవ్వలేదని అదే ఏమని ప్రశ్నిస్తే మాకున్న ఇన్స్ట్రక్షన్స్ ప్రకారం ముందుకి వెళ్తున్నామని సర్ది చెప్పే ప్రయత్నాలు చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు ఎల్కేజీ నుండి 5 వరకు ఎన్ని సీట్లు ఖాళీ ఉన్నాయి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు పరీక్షలు రాసిన వారికి ఎంత మందికి సీట్లు ఇచ్చారు తెలియజెప్పాలన్నారు అర్హత ఉన్నా కూడా సీట్లు ఇవ్వకుండా సిఎస్ఆర్ పాలసీ విధానాన్ని పాఠశాలను నిర్మించిన ఆశయాన్ని పూర్తిగా తుంగలో తొక్కి రాజకీయ నాయకులకి రాజకీయ నాయకుల ఆకాంక్షకి ప్రతినిధిగా వ్యవహరిస్తుండడం చూస్తూ ఉంటే ప్రభుత్వ అధికారా పార్టీ కార్యనిర్వాహకుల అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు పిల్లలకు సీట్లు రాక ఇన్ని నాలుగు ఎదురుచూసిన వారికి చివరికి నిరాశ మిగలడం చూస్తూ ఉంటే పూర్తిగా రాజకీయ నాయకుల కనుసన్నల్లో సీట్లు నిర్వాహన జరుగుతున్నట్లు సమతా సైనిక్ దళ్ నాయకులు సుబ్బనర్సయ్య ఆరోపించారు వెంటనే ఎస్సీ ఎస్టీల పిల్లలకి ఎంతమందికి ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు సీట్లు ఇచ్చారు వివరణ తెలపాలన్నారు లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ కన్జాభివృద్ధి మంగంపేట కార్యాలయం ఎదుట ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులు పేద విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టి విజయవాడ ఆంధ్రప్రదేశ్ కన్జాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయం మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సంతా సైనిక్ దళ్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు సుబ్బనర్సయ్య ఆంధ్రప్రదేశ్ కనుజాభివృద్ధి సంస్థ మంగంపేట సమస్త నిర్వహణ అధికారిని మీడియా ద్వారా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు కార్యకర్తలు పలువురు దళిత సంఘాలు నాయకులు పాల్గొన్నారు

# నేటితో ముగిసిన జనసేన సభ్యత్వం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: జనసేన కేంద్ర కార్యాలయం అధినేత పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు జనసేన పార్టీ కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర సీనియర్ నాయకులు జోగినేని మనీ సూచనలు ఓబులవారిపల్లి జనసేన యువ నాయకులు కటకం నాగేంద్ర ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ప్రక్రియ పది రోజులపాటు జరిగిందని కటికం నాగేంద్ర అన్నారు కటికం వారి పల్లెలో గడపగడపకు వెళ్లి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ సమాచారాన్ని ప్రజలకు వివరించి జనసేన పార్టీ సభ్యత్వం చేయించడం జరిగిందని క్రియాశీలక సభ్యత్వం చేయించుకోవడం ద్వారా 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ప్రమాదాల వలన ఆసుపత్రి పాలైతే 50 వేల వరకు మెడికల్ పాలసీ పార్టీ ఏర్పాటు చేయబోయే కమిటీస్లో మీకు అవకాశాలు పార్టీతో అనుసంధానం చేయబడి ఉంటుందని ఓబులవారిపల్లి జనసేన మండల నాయకులు కటికం నాగేంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో బండి రమణ జనసైనికులు పార్ధు సందీప్ యశోధర్ జీవన్ భరత్ ప్రవీణ్ సుబ్రహ్మణ్యం నవీన్ లోకేష్ పాల్గొన్నారు.